RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:154 SUNDAY ,NOVEMBER 15 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :154 ఆదివారం, నవంబర్ 15, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



తెలంగాణ ప్రగతికి సంజీవని..

సంక్షోభ వేళ అసలైన మెడిసిన్ కేటీఆర్..

•అభయహస్తం ఆరు గ్యారంటీల నుంచి భారత్ సమ్మిట్ ఖర్చు వరకు రాహుల్ గాంధీపై సూటి ప్రశ్నలు

•క్షేత్రస్థాయి ప్రజా సమస్యలపై పదునైన గళం వినిపిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో 'భారత్ సమ్మిట్-2026', గిగ్ కార్మి కుల సంక్షేమ కార్యక్రమాల వేదికగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలు కొనసాగుతున్న వేళ, ప్రధాన ప్రతిపక్ష మైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీ ఆర్) అధికార పక్షంపై విమర్శల దాడి ని తీవ్రతరం చేశారు. పదేళ్ల పరిపాలనా అనుభవం, ప్రస్తుత ప్రజా సమస్యలపై గణాంకాలతో కూడిన వాదనలతో కేటీఆర్ చేస్తున్న రాజకీయ పోరాటం తెలంగాణలో కీలక చర్చకు దారితీస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

ఆరు గ్యారంటీలు, అభయహస్తం హామీలపై గణాంకాలతో నిలదీత

రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటన సందర్భంగా, కాంగ్రెస్ ఎన్నికల మేని ఫెస్టో 'అభయహస్తం'లోని ఆరు గ్యారం టీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్ల అమలు స్థితిగతులపై కేటీఆర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికలకు ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని బాండ్

మిగతా2లో



దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ.. ఫాసిస్టులదే రాజ్యం రాహుల్ గాంధీ..!

●అదానీ కోసమే పోర్టులు, విమానాశ్రయాల అప్పగింత ●భారత్ సమ్మిట్ వేదికగా కేంద్రంపై నిప్పులు చెరిగిన లోక్‌సభ విపక్ష నేత..●అదానీ కోసమే పాలన.. వ్యవస్థల మేనేజ్‌మెంట్ ●మహారాష్ట్ర ఎన్నికల్లో ఓట్ల గారడీ శ్రీసత్యం, అహింసలే మా ఆయుధాలు

తెలంగాణపత్రికప్రతినిధి హైదరాబాద్: దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ పూర్తి గా ధ్వంసమైందని, గత పదేళ్లుగా ఫాసిస్టుల గొంతు మాత్రమే గట్టిగా వినిపిస్తోందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో ధ్వజ మెత్తారు. హైదరాబాద్ వేదికగా జరిగి న 'భారత్ సమ్మిట్-2026' రెండో రోజు ముగింపు సదస్సులో శనివారం ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 2014 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో వందల కోట్ల రూపాయలు ఖర్చు చేసి వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, 2024 ఎన్నికల్లో నూ భారీ ఎత్తున అక్రమాలు జరిగా యని ఆయన ఆరోపించారు. రాజకీ యాల్లో ఫాసిస్టులకు చోటు లేదని, వ్యవస్థలు కుప్పకూలినప్పుడే వారు పుట్టుకొచ్చి అరాచకం సృష్టిస్తారని రాహుల్ విమర్శించారు.

అదానీ కోసమే పాలన.. వ్యవస్థల మేనేజ్‌మెంట్:

ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అదానీ సంపద అమాంతం పెరిగిందని, 12 ఏళ్ల క్రితం ప్రపంచ సంపన్నుల జాబితాలో 600వ స్థానంలో ఉన్న వ్యక్తి నేడు అగ్రస్థానా లకు చేరారని రాహుల్ గాంధీ విమర్శించారు. దేశంలోని పోర్టులు, విమానాశ్రయాలు, **మిగతా2లో**

2047 నాటికి దేశంలోనే

తెలంగాణ నంబర్ వన్



హైదరాబాద్‌కు మరో ఔటర్ రింగ్ రోడ్డు.. త్వరలోనే అందుబాటులోకి

పీహెచ్ఎఫ్ఐ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ మాస్టర్ ప్లాన్ ఆవిష్కరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: అభివృద్ధిలో దేశంలోని ఏ రాష్ట్రమూ తెలంగాణకు సాటిరాదని, 2047 నాటికి తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా ఎదుగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని హోటల్ తాజ్ కృష్ణలో జరిగిన పీహెచ్ఎఫ్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ సైన్సెస్ క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని, క్యాంపస్ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాంపస్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.వైద్య రంగానికి తమ **మిగతా2లో**

గిగ్ వర్కర్లకు అండగా కాంగ్రెస్

చట్టాన్ని విడుదల చేసిన రాహుల్, రేవంత్..!

బైక్ ర్యాలీతో దద్దరిల్లిన ఐటీ కారిడార్

శిల్పకళా వేదిక నుంచి జయభేరి గ్రౌండ్స్ వరకు భారీ ప్రదర్శన

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యే క చట్టాన్ని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శని వార o ఆవిష్కరించారు. అంతకుముందు నగరంలో గిగ్ వర్కర్లు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ఐటీ కారిండా ర్‌ను హోరెత్తించింది. మాదాపూర్‌లోని **2లో**



భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్టను, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని రామచందర్ రావు ఆరోపణ..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: ప్రజాస్వామ్య గొంతుకను నిర్బంధాలతో ఆపలేరు.. ఆరు గ్యారెంటీలపై సమాధానం చెప్పాకే రాహుల్ గాంధీ తెలంగాణలో అడుగు పెట్టాలి.. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏవని ప్రశ్నిస్తున్నందుకే తమను ముందస్తు హౌస్ అరెస్టులతో నిర్బంధిస్తున్నారని,ఇలాంటి అక్రమ నిర్బంధాలతో భారతీయ జనతా పార్టీని ఎవరూ ఆపలేరని బీజేపీ తెలంగాణ చీఫ్ నారపరాజు రామచందర్ రావు మండిపడ్డారు. **2**

సీసీఐ కేంద్రాలకు రాని పత్తి

దిగుబడి తగ్గి, వ్యాపారుల వైపు మొగ్గు చూపుతున్న రైతులు..

నల్గొండ జిల్లాలోని సీసీఐ (భారత పత్తి సంస్థ) కొనుగోలు కేంద్రాలకు పత్తి రాక పూర్తిగా నిలిచిపోవడంతో వాటిని మూసివేయాలనే యోచనలో అధికారులు ఉన్నారు.



అక్రమంగా అండాల సేకరణ కేసు

వెలుగులోకి వస్తున్న చీకటి కోణాలు

తెలంగాణ పత్రిక:

కొంతమంది మహిళల నుంచి అక్రమంగా అండాలను (ఎగ్స్) సేకరించడంపై మరో ఐదు కేసుల ను పోలీసులు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్, ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లీనిక్స్ నిర్వాహకులపై కొత్తగా 5 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. అండాల దానం పేరుతో మహిళల అక్రమ రవాణాకు కొంతమంది పాల్పడుతున్నట్లు ఆరోపణలు **మిగతా2లో**





ఇకపై ఆ ప్రాసీజర్ మెట్ల బావులకు కూడా వర్తింపజేస్తాం

●మెట్ల బావుల పరిరక్షణకు ప్రత్యేక ఎన్‌వోపీలు
●జాతీయ స్థాయికి విస్తరించేలా కార్యాచరణ ప్రణాళిక
●త్వరలోనే కేంద్ర హోంశాఖ కార్యదర్శితో కమిషనర్ భేటీ
●తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా మెట్ల బావుల గుర్తింపు
●భూగర్భ జలాల పెంపే ప్రధాన లక్ష్యం

తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా బీఎం సందీప్



మీనాక్షి నటరాజన్ సేవలకు పార్టీ అభినందనలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా శ్రీ బీఎం సందీప్‌ను నియమించారు. కాం గ్రెస్ అధ్యక్షుడు ఈ నియామకం చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారిక ఉత్తర్వులు

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

తెలంగాణ ప్రగతికి సంజీవని.. సంక్షోభ వేళ అసలైన మెడిసిన్ కేటీఆర్..

ఎన్నికలకు ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమక్షంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని బాండ్ పేపర్లపై రాసిచ్చి, మూడేళ్లు గడుస్తున్నా నేటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన విమర్శించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, రైతు భరోసా కింద ఎకరానికి రూ. 15,000, వృద్ధులు, దివ్యాంగులకు రూ. 4,000 పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, యువ వికాసం వంటి హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేటీఆర్ ఆరోపించారు. ఐదేళ్లలో బీసీ సంక్షేమానికి రూ. లక్ష కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మూడు బడ్జెట్లలో కలిపి రూ. 5 వేల కోట్ల లోపే కేటాయించిందని కేటీఆర్ పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాలు, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం వాటా హామీ అమలు కాలేదని అన్నారు. అలాగే మైనారిటీ డిక్లరేషన్ కింద రూ. 4 వేల కోట్లు ఇస్తామని చెప్పి, ఇప్పటివరకు రూ. వెయ్యి కోట్ల కంటే తక్కువగానే కేటాయించారని విమర్శించారు. విద్యార్థులకు హామీ ఇచ్చిన రూ. 5 లక్షల 'విద్యా భరోసా కార్డు' ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఎత్తి చూపారు.

ప్రజా సమస్యలు, ప్రజాధనం ఖర్చుపై ఆగ్రహం

రాష్ట్రంలో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై రాహుల్ గాంధీ మౌనంగా ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగాల కోసం నిరసన తెలుపుతున్న నిరుద్యోగ విద్యార్థులపై పోలీసుల లాఠీచార్జీ జరిగినప్పుడు, లగచర్ల గిరిజన మహిళలు ఇబ్బందులు పడినప్పుడు రాహుల్ గాంధీ ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో పది వేలకు పైగా చెట్ల నరికివేత, వన్యప్రాణుల ఆవాసాలకు నష్టం, కేబీఆర్ పార్క్ వద్ద పనులపై పర్యావరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, జర్నలిస్టుల అరెస్టుల వంటి అంశాలను వదిలేసి, రూ. 100 కోట్ల ప్రజాధనంతో 'భారత్ సమ్మిట్' పేరిట ప్రచార ఆర్భాటం చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం, అధికార పక్షం కౌంటర్లు

కేటీఆర్ నిర్వహిస్తున్న సభలు, లేవనెత్తుతున్న ప్రజా సమస్యలతో అధికార కాంగ్రెస్ పార్టీలో ఆందోళన మొదలైందని బీఆర్ఎస్ నేతలు గాదరి కిశోర్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. గతంలో ఐటీ, పరిశ్రమల అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి ప్రజల పక్షాన నిలబడుతున్నారని వారు కొనియాడారు. మరోవైపు, బీఆర్ఎస్ విమర్శలను అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా తిప్పికొడుతున్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇచ్చిన హామీల సంగతేమిటని, ఆరు గ్యారంటీలను దశలవారీగా అమలు చేస్తున్నామని కాంగ్రెస్ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం గిగ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావడంతో పాటు, అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయ విమర్శలు మాత్రమేనని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. విశ్లేషణ ఒకవైపు పదేళ్ల పాలనా అనుభవం, అభివృద్ధి ముద్రతో బీఆర్ఎస్ క్యాడర్‌ను సమాయత్తం చేస్తూనే, మరోవైపు పక్కా గణాంకాలతో జాతీయ, రాష్ట్ర స్థాయి అధికార పక్ష నేతలను కేటీఆర్ ప్రశ్నిస్తున్న తీరు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆరు గ్యారంటీల అమలు, క్షేత్రస్థాయి ప్రజా సమస్యలను ప్రధాన అస్త్రాలుగా చేసుకుని ఆయన సాగిస్తున్న ఈ రాజకీయ పోరు రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయ సమీకరణాలను ఏ దిశగా నడిపిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది..

2047 నాటికి దేశంలోనే తెలంగాణ నంబర్ వన్

ప్లాన్‌ను ఆవిష్కరించారు. ఈ క్యాంపస్ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

వైద్య రంగానికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, త్వరలోనే మరిన్ని ఆసుపత్రులు అందుబాటులోకి వస్తాయని సీఎం చెప్పారు. మెరుగైన వైద్యం కోసం నేడు దేశ విదేశాల ప్రజలు హైదరాబాద్ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ విధాన నిర్ణయాల్లో ఎలాంటి స్తబ్ధతా లేదని, మొదటి రోజు నుంచే పాలసీలను మెరుగుపరుస్తూ ముందుకు సాగుతున్నామని వివరించారు. గత పాలకుల మంచి విధానాలను కూడా కొనసాగిస్తున్నామని, ప్రజాభివృద్ధి విషయంలో తమకు ఎలాంటి రాజకీయ భేదభావాలు లేవని స్పష్టం చేశారు.

హైదరాబాద్‌కు మరో ఓఆర్ఆర్:

హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) ఒక గొప్ప వరమని సీఎం అన్నారు. ఓఆర్ఆర్ చుట్టూ భారీ ఎత్తున అభివృద్ధి జరిగిందని, నేడు ప్రపంచ దేశాలన్నీ హైదరాబాద్ వైపు చూస్తున్నాయని చెప్పారు. నగర అభివృద్ధిని మరింత విస్తరించేందుకు త్వరలోనే మరో ఓఆర్ఆర్ (రీజనల్ రింగ్ రోడ్డు) రానుందని ప్రకటించారు. ఓఆర్ఆర్ పరిధిలో మరిన్ని ప్రతిష్టాత్మక క్యాంపస్‌లు రానున్నాయని, వాటి నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను వేగంగా ఇచ్చామని తెలిపారు. ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు తెలంగాణకు క్యూ కడుతున్నాయని, విద్య, వైద్యం, వ్యవసాయం సహా అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని వివరించారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని, రాష్ట్రంలో ఉన్న అవకాశాలు మరెక్కడా లేవని సీఎం పేర్కొన్నారు. అప్పట్లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ తీసుకున్న సంస్కరణలు తెలంగాణకు వరంగా మారాయని, ఇక్కడికి ఫార్మా కంపెనీలను తీసుకువచ్చింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు..

అక్రమంగా అండాల సేకరణ కేసు.. వెలుగులోకి వస్తున్న చీకటి కోణాలు

ఈ కేసులో పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. సద్గురు హెల్త్‌కేర్ సర్వీసెస్, ఒయాసిస్ ఫెర్టిలిటీ క్లీనిక్స్ నిర్వాహకులపై కొత్తగా 5 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని పోలీసులు వెల్లడించారు. అండాల దానం పేరుతో మహిళల అక్రమ రవాణాకు కొంతమంది పాల్పడుతున్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు రంగంలోకి దిగి చర్యలు చేపట్టారు. హైదరాబాద్, రంగారెడ్డి డీఎంహెచ్ఓల వేర్వేరు ఫిర్యాదులతో జూబ్లీహిల్స్, ఫిల్మ్‌నగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పోలీస్ స్టేషన్‌లలో ఈ కేసులను నమోదు చేశారు. ఆ కంపెనీల డైరెక్టర్, ఎండీ గెదెల దుర్గారావుతో పాటు డోనర్ ఫెసిలిటేటర్లు అమిత్ శర్మ, నిఖత్ పర్వీన్, దీపిక తదితరులపై కేసులు నమోదు చేశారు. మదీనాగూడ ప్రధాన కార్యాలయంగా ఒయాసిస్ ఫెర్టిలిటీ బ్రాండ్ పేరుతో 10 రాష్ట్రాల్లో 46 క్లీనిక్‌లను నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. జనవరి నుంచి ఇప్పటివరకు నిబంధనలకు విరుద్ధంగా 66 మంది మహిళల నుంచి అండాలను సేకరించినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. బేగంపేటలోని ఓ మహిళా హాస్టల్‌లో పోలీస్, ఆరోగ్య శాఖ అధికారుల సంయుక్త తనిఖీల్లో 12 మంది బాధిత మహిళలకు విముక్తి కల్పించారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మహిళలకు రూ.50 వేల ఆశ చూపి హైదరాబాద్‌కు ఓ ముఠా రప్పించినట్లు సమాచారం. వైద్యుల పర్యవేక్షణ లేకుండానే మహిళలకు హార్మోన్ల ఇంజెక్షన్లు ఇచ్చి, బయోమెడికల్ వ్యర్థాల నిబంధనలను ఉల్లంఘించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక మహిళాను తీసుకువస్తే ఫెసిలిటేటర్లకు రూ.65 వేల వరకు చెల్లించేలా ఒప్పందాలు చేసుకున్నట్లు సమాచారం. సేకరించిన అండాల సంఖ్య, నాణ్యత తగ్గితే ఫెసిలిటేటర్లకు చెల్లించే మొత్తంలో సగం కోత విధించేలా ఒప్పందం చేసుకున్నట్లు తెలుస్తోంది. జనవరి – అక్టోబరు నెలల మధ్య 66 మందికి ఈ ప్రక్రియలు జరపగా, తనిఖీ అధికారులకు కేవలం 47 మందికి సంబంధించిన రికార్డులు మాత్రమే దొరికాయి. మిగిలిన 19 మంది దాతల రికార్డులను ఏఆర్‌టీ బ్యాంక్ దాచిపెట్టినట్లు అధికారులు గుర్తించారు. ఈ రాకెట్‌కు సంబంధించి మల్కాజిగిరి పోలీసులు ఇప్పటివరకు 3 కేసుల్లో 8 మంది నిందితులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. బీఎన్ఎస్ (దీచీూ) సెక్షన్లు – 125, 143(2), 143(3), 271, 318(4), 61(2), 111తో పాటు పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

ఇకపై ఆ ప్రొసీజర్ మెట్ల బావులకు కూడా వర్తింపజేస్తాం

తెలంగాణలో చెరువుల పునరుద్ధరణకు అమలు చేస్తున్న స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ (ఎస్‌వోపీ)లను ఇకపై చారిత్రక మెట్ల బావుల (ూవజూఽవశ్రీశ్రీం) పరిరక్షణకు కూడా వర్తింపజేయనున్నట్లు హైడ్రా (న్ణ=ూూ) కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మెట్ల బావుల పరిరక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ బృహత్తర కార్యక్రమాన్ని భవిష్యత్తులో జాతీయ స్థాయి విధానంగా ముందుకు తీసుకెళ్లే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి, వరద నియంత్రణ, కరవు నివారణ అంశాలపై వచ్చే మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శితో సమావేశం కానున్నట్లు రంగనాథ్ తెలిపారు. ఈ భేటీలో చెరువుల సంరక్షణతో పాటు ప్రాచీన మెట్ల బావుల పునరుద్ధరణను కూడా ప్రధాన ఎజెండాగా చేర్చనున్నట్లు చెప్పారు.

చెరువులతో పోలిస్తే మెట్ల బావులు వికేంద్రీకృత జల వనరులుగా సమాజానికి ఎంతో మేలు చేస్తాయని ఆయన వివరించారు. గతంలో ఆలయాలు, చెరువుల పరిసరాల్లో ఉన్న అనేక మెట్ల బావులు కాలక్రమేణా కనుమరుగయ్యాయని, వాటిని తిరిగి వెలుగులోకి తెచ్చి పునరుద్ధరిస్తే భూగర్భ జల మట్టాలు గణనీయంగా పెరుగుతాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎల్ నినో ప్రభావంతో నెలకొన్న నీటి కొరత నేపథ్యంలో ఈ చర్యలు ఎంతో ఆవశ్యకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే హైదరాబాద్ పరిధిలో దాదాపు అంతరించిపోయిన పలు చెరువులను హైడ్రా విజయవంతంగా పునరుద్ధరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణవ్యాప్తంగా 600కు పైగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 160కి పైగా మెట్ల బావులు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయిలో వీటి సంఖ్య మరింత ఎక్కువగా ఉండే అవకాశముంది. కాగా, ఈ సదస్సు సందర్భంగా ఆకర్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సంప్రదాయ మెట్ల బావుల వారసత్వం, పూర్వకాలపు నీటి సంరక్షణ పద్ధతులపై ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన అందరినీ



ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రస్తుత నీటి సంక్షోభం కారణంగా పురాతన నీటి పరిరక్షణ పద్ధతులపై ప్రాధాన్యత పెరిగిందన్నారు. సంప్రదాయ జల వనరుల సంరక్షణకు సంబంధించిన కీలక అంశాలను క్యూర్ (జఖ=జు) చట్టంలో చేర్చినట్లు ఆయన వెల్లడించారు. ప్రాచీన జల వనరులకు జీవం పోయడం ద్వారా నగరంలో నీటి భద్రతను పటిష్ఠం చేయవచ్చని అధికారులు భావిస్తున్నారు.

దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ.. ఫాసిస్టులదే రాజ్యం

విమానాశ్రయాలు, కీలక మౌలిక వసతులన్నింటినీ అదానీకే కట్టబెట్టారని, నేడు ఏ రంగంలో చూసినా ఆయన పెట్టుబడులే కనిపిస్తున్నాయని ఆరోపించారు. లబ్ధి పొందిన వ్యాపారవేత్తలు దేశంలోని వ్యవస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని మేనేజ్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఓట్ల గారడీ: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన అవకతవకలను రాహుల్ గాంధీ ఎండగట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో యూపీఏ కూటమి అత్యధిక స్థానాలు గెలుచుకున్న చోట, కేవలం మూడు నెలల వ్యవధిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎలా ఓడిపోయామని ప్రశ్నించారు. ఆ మూడు నెలల్లోనే అదనంగా 70 లక్షల మందిని ఓటర్లుగా నమోదు చేసి, ఆ దొంగ ఓట్ల ద్వారానే బీజేపీ గెలిచిందని ఆరోపించారు. వ్యవస్థలన్నీ నాశనమవుతున్నా దేశంలో ప్రజాస్వామ్యం ఉందని చెప్పుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సత్యం, అహింసలే మా ఆయుధాలు: కేంద్రంలోని పెద్దలు సామాన్య ప్రజల సమస్యలను ఏమాత్రం పట్టించుకోవడం లేదని, తాను చేపట్టిన పాదయాత్రలో ప్రజల నుంచి వేలాది ఫిర్యాదులు వచ్చాయని రాహుల్ గుర్తు చేశారు. అబద్ధాలతో ప్రజలను ఎల్లకాలం మోసం చేయలేరని హితవు పలికారు. హింస, విద్వేషపూరిత వాతావరణంలో దేశం ఎన్నటికీ అభివృద్ధి చెందదని, సత్యం, అహింస అనే బలమైన ఆయుధాలతోనే రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. మరోవైపు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లోని హైదరాబాద్, బెంగళూరు నగరాల్లో ఐటీ రంగం అద్భుతంగా అభివృద్ధి చెందిందని ఆయన ప్రశంసించారు..

గిగ్ వర్కర్లకు అండగా కాంగ్రెస్..

హైదరాబాద్: గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రత్యేక చట్టాన్ని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. అంతకుముందు నగరంలో గిగ్ వర్కర్లు నిర్వహించిన భారీ బైక్ ర్యాలీ ఐటీ కారిడార్‌ను హోరెత్తించింది. మాదాపూర్‌లోని శిల్పకళా వేదిక (శిల్పారామం) నుంచి గచ్చిబౌలిలోని జయభేరి గ్రౌండ్స్ వరకు సాగిన ఈ బైక్ ర్యాలీలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సహా పలువురు మంత్రులు ఉత్సాహంగా పాల్గొని కార్మికుల్లో జోష్ నింపారు. ర్యాలీ అనంతరం జయభేరి గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన గిగ్ వర్కర్ల బహిరంగ సభలో కార్మికుల హక్కులు, సామాజిక భద్రతకు భరోసా కల్పించే 'గిగ్ కార్మికుల చట్టాన్ని' రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సంయుక్తంగా విడుదల చేశారు. ఈ భారీ బైక్ ర్యాలీ నేపథ్యంలో వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సైబరాబాద్ పోలీసులు శిల్పకళా వేదిక నుంచి జయభేరి గ్రౌండ్స్ మార్గంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులను అమలు చేశారు.

సీసీఐ కేంద్రాలకు రాని పత్తి

నల్గొండ జిల్లాలోని సీసీఐ (భారత పత్తి సంస్థ) కొనుగోలు కేంద్రాలకు పత్తి రాక పూర్తిగా నిలిచిపోవడంతో వాటిని మూసివేయాలనే యోచనలో అధికారులు ఉన్నారు. ఈ ఏడాది వాతావరణ మార్పులు, తెగుళ్ల కారణంగా పత్తి పంట సుమారు 70 శాతం వరకు దెబ్బతిన్నది. ఎకరానికి కేవలం రెండు క్వింటాళ్ల దిగుబడి మాత్రమే రావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. దిగుబడి భారీగా తగ్గిపోవడంతో పాటు, తేమ శాతం నిబంధనలు, రవాణా ఖర్చుల దృష్ట్యా రైతులు తమ పత్తిని సీసీఐ కేంద్రాలకు కాకుండా స్థానిక వ్యాపారులకే నేరుగా విక్రయించేందుకు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా కొనుగోలు కేంద్రాలు బోసిపోయి కనిపిస్తున్నాయి. పత్తి రాక లేకపోవడంతో కేంద్రాలను నిర్వహించడం భారంగా మారిందని, త్వరలోనే వాటిని మూసివేసే దిశగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు...

తెలంగాణ ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా బీఎం సందీప్.

తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్‌చార్జ్‌గా శ్రీ బీఎం సందీప్‌ను నియమించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఈ నియామకం చేసినట్లు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం అధికారిక ఉత్తర్వులు విడుదల చేశారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు తెలంగాణ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వహించిన శ్రీమతి మీనాక్షి నటరాజన్ సేవలను పార్టీ అభినందించింది. ఆమె అందించిన సహకారాన్ని పార్టీ గుర్తించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు.ఈ నియామకంతో తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త బాధ్యతల పర్వం మొదలైంది. రాష్ట్రంలో పార్టీ వ్యవహారాలను ఇకపై సందీప్ పర్యవేక్షించనున్నారు...

భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్టను, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని రామచందర్ రావు ఆరోపణ..

తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా రాష్ట్రానికి వస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు ఏమాత్రం లేదని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. హైదరాబాద్ లోని తన నివాసంలో పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేసిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారెంటీలు, నిరుద్యోగ హామీల అమలుపై ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం అక్రమ అరెస్టులతో గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.భారత్ సమ్మిట్ పేరుతో దేశ ప్రతిష్టను, ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని కించపరిచే ప్రయత్నం చేస్తున్నారని రామచందర్ రావు ఆరోపించారు. విదేశీయులను పిలిపించి భారతదేశ రాజకీయ పరిస్థితులపై తప్పుడు సమాచారం ప్రచారం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమం చేపట్టిందని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నా వారిని పట్టించుకోకుండా ప్రభుత్వం ఇలాంటి సమ్మిట్లకు ప్రజాధనాన్ని ఖర్చు చేయడం సరికాదని మండిపడ్డారు. ముందుగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని, అక్రమ నిర్బంధాలకు బీజేపీ కార్యకర్తలు భయపడబోరని ఆయన స్పష్టం చేశారు..

చలికాలంలో వృద్ధుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

-పేద వృద్ధులకు స్వెటర్ల పంపిణీ
-వృద్ధులను భారంగా కాకుండా బాధ్యతగా భావించి చూసుకోవాలి
-సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కొనకళ్ళ సుధారాణి

తెలంగాణ పత్రిక దమ్మపేట, నవంబర్ 14





చలికాలంలో వృద్ధులు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, చలి నుంచి రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు కొనకళ్ళ సుధారాణి సూచించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నెల్లివారిగూడెం గ్రామంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో 16 మంది పేద వృద్ధులకు స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ.. ప్రస్తుతం చలి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా అటవీ ప్రాంత గ్రామాల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పడిపోతున్నాయని తెలిపారు. వృద్ధులు చలికి త్వరగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున శరీరానికి తగినంత వెచ్చదనం కల్పించుకోవాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద వృద్ధులు చలిని తట్టుకునేందుకు అవసరమైన దుస్తులు కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో ఉంటారని, వారిని ఆదుకోవాలనే ఉద్దేశంతోనే ట్రస్ట్ తరఫున స్వెటర్ల పంపిణీ చేపట్టినట్లు వివరించారు.

వృద్ధుల సంరక్షణ పిల్లల బాధ్యత

వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అందువల్ల పిల్లలు తమ తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని సుధారాణి పేర్కొన్నారు. వృద్ధులను భారంగా భావించకుండా బాధ్యతగా స్వీకరించి ప్రేమతో, ఆప్యాయతతో చూసుకోవాలని హితవు పలికారు. జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులకు కుటుంబ సభ్యుల ఆదరణ, ఆప్యాయత ఎంతో అవసరమని అన్నారు. సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న ట్రస్ట్ గతంలోనూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని దాదాపు అన్ని మండలాల్లో ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు స్వెటర్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టినట్లు ఆమె గుర్తుచేశారు. అనంతరం గ్రామంలోని వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. చలికాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. వృద్ధులకు అండగా నిలిచి స్వెటర్లు పంపిణీ చేసిన సుధారాణికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

రామకృష్ణాపురంలో సొంత నిధులతో బస్టాండ్ నిర్మిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి

కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక





తలకొండపల్లి మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో ప్రయాణికుల చిరకాల కోరిక మేరకు తలకొండపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవ రెడ్డి తమ సొంత నిధులతో గ్రామంలో బస్టాండ్ నిర్మిస్తున్నారు.గ్రామంలో బస్టాండ్ లేకపోవడంతో ఎండకు, వానకు ప్రయాణికులు,విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రహించిన చైర్మన్ కేశవరెడ్డి స్వయంగా ముందుకొచ్చి బస్టాండ్ నిర్మాణానికి పూనుకున్నారు.బస్టాండ్ నిర్మాణంలో భాగంగా శనివార స్లాబ్ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కేశవరెడ్డి మాట్లాడుతూ గ్రామాభి వృద్ధే తన ధ్యేయమని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. త్వరలోనే బస్టాండ్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగారావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు భాగ్యలక్ష్మి, లక్ష్మయ్య, బి.శేఖర్, సింగల్ విండో డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతిరెడ్డి అచ్చిరెడ్డి,శేఖర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి,ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రభాకర్ రెడ్డి,నాయకులు మహేష్, బాబు,ముత్యాలు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మగడ్డ తండాలో నిర్మాణంలో ఉన్న తుల్జా భవానీ మాత ఆలయాలను సందర్శించిన

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
-ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ

కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక





దేవాలయాల అభివృద్ధికి సుంకిరెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఆయన అందిస్తున్న ప్రోత్సాహం మరువలేనిది మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ కడ్తాల్ మండలం, పోచమ్మగడ్డ తండాలో నిర్మాణ దశలో ఉన్న శ్రీ తుల్జా భవానీ మాత ఆలయాలను ఈరోజు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. తండాలో జర్పుల, నేనావత్ కుటుంబాల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్మిస్తున్న తుల్జా భవానీ మాత ఆలయాలను సందర్శించి, ఆలయ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆలయాల విశిష్టత, అమ్మవారి మహిమ, ఆలయ నిర్మాణం వెనుక ఉన్న కుటుంబాల భక్తి, సంకల్పం గురించి స్థానిక పెద్దలను అడిగి తెలుసుకున్నారు..

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ

ఆలయాలు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో దేవాలయాలు అభివృద్ధి చెందడం ద్వారా ఆధ్యాత్మిక చైతన్యంతో పాటు గ్రామ ప్రజల్లో ఐక్యత, సోదరభావం మరింత బలపడతాయని అన్నారు.. పోచమ్మగడ్డ తండాలో నిర్మాణంలో ఉన్న తుల్జా భవానీ మాత ఆలయాలు భవిష్యత్తులో భక్తులకు ఆధ్యాత్మిక కేంద్రాలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఆలయాల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కుటుంబ సభ్యులకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు..

మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్ మాట్లాడుతూ

సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నియోజకవర్గంలో ప్రజాసేవతో పాటు ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు కూడా విశేష ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.. గ్రామాల్లో ఆలయాల నిర్మాణం, అభివృద్ధి కోసం ముందుకు వచ్చి తన వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు.. ప్రతి గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి, అందరినీ కలుపుకొని అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుతున్న ఆయన సేవాభావం ప్రశంసనీయమని పేర్కొన్నారు..

గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్ ,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ..

పోచమ్మగడ్డ తండాలో నిర్మాణంలో ఉన్న తుల్జా భవానీ మాత ఆలయాలను సందర్శించి, వాటి అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం ఇస్తూ, దేవాలయాల అభివృద్ధికి అండగా నిలవడం ఆయనకు ప్రజల పట్ల ఉన్న అభిమానానికి, సేవా దృక్పథానికి నిదర్శనమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తూ, ప్రజల విశ్వాసాలకు అండగా నిలుస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారం పట్ల తండా ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో..

మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్,సర్పంచ్ లు సేవ్యా నాయక్,రామచందర్ నాయక్, ఉప సర్పంచ్ లక్పతి నాయక్, పాక్స్ డైరెక్టర్ రాజు నాయక్,జిల్లా నాయకులు బీక్యా నాయక్, వార్డు సబ్యులు జగన్,లక్ష్మణ్ నాయక్, పాండు నాయక్, రాము, రాజేష్, తేజా నాయక్, నగేష్, రవి, బీక్యా నాయక్, శ్రీను, నవీన్, రాజు, గోపి, రాకేష్, వెంకటేశ్, వికాస్, రాకేష్, దేశ్య, సొమ్లా,బాలి,పాండు, శ్రీకాంత్ లతో పాటు గ్రామ పెద్దలు, యువకులు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, లింగం, రమేష్, మల్లేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బంగారు బాట

-సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా

ధర్మసాగర్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అధ్యక్షతన శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పే మంచి విషయాలను నేర్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ, వాటి ద్వారా మంచి విషయాలను మాత్రమే తెలుసుకోవాలని అన్నారు.అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చలికాలపు దుప్పట్లు, పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. అలాగే పీఎం శ్రీ నిధుల నుంచి 200 డిక్షనరీలను విద్యార్థులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండీ అష్టల్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొంతం కొమరమ్మ, బిల్ కలెక్టర్ నవీన్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా

-మొండి వర్రె గ్రామస్తులకు మంత్రి తుమ్మల హామీ
-గండుగులపల్లిలో మంత్రిని కలిసి తమ సమస్యలను వివరించిన భూ నిర్వాసితులు



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 14

దమ్మపేట: మండల పరిధిలోని మొండి వర్రె గ్రామానికి చెందిన సీతారామ ప్రాజెక్టు భూ నిర్వాసితులు శనివారం ఉదయం గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసి తమ సమస్యలను వివరించారు. సీతారామ ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి తమ భూములకు సంబంధించిన సమస్యలు, ఎదుర్కొంటున్న ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తమకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. దీనిపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సానుకూలంగా స్పందిస్తూ, మొండి వర్రె గ్రామస్తులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో భూ నిర్వాసితులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట దమ్మపేట మండలానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు ఉన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

- ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి నియోజకవర్గం, ,తాండ్ర గ్రామానికిచెందిన మైనార్టీ నాయకుడు ఎండి. అమీనొద్దిన్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా తెలుసున్న లిఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వెంటనే మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మైబు యాదవ్, వార్డు సభ్యులు మల్లేష్, జంగయ్య, శ్రీశైలం, ఎండి యాకుబ్ మరియు బిఆర్ఎస్ నాయకులు ,గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది.

బాలల రక్షణే గ్రామ అభివృద్ధికి పునాది ప్రతి బిడ్డ చదువుకోవాలి

-సర్పంచ్ నక్క హరీష్



జగిత్యాల, రూరల్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం బాలల గ్రామ సభ ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్క హరీష్ అధ్యక్షతన లో జరిగిన ఈ సభలో పిల్లల హక్కులు సంరక్షణ మరియు దుర్బలత్వ అంచనాపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా నక్క హరీష్ మాట్లాడుతూ గ్రామంలోని 18 సంవత్సరాల లోపు పిల్లలందరినీ గుర్తించి వారిలో బడికి వెల్లని పిల్లలు చదువు మధ్యలో మానేసిన పిల్లలు బాల కార్మికులు అనాథ పిల్లలు ఒంటరి తల్లిదండ్రులు ఉన్న పిల్లలు దివ్యాంగులైన పిల్లలు మత్తు పదార్థాలకు బానిసైన పిల్లలు బాల్య వివాహాలకు గురైన పిల్లలు లైంగిక మరియు శారీరక వేధింపులకు గురైన పిల్లల వివరాలు సేకరించి వారికి ప్రభుత్వం ద్వారా అందాల్సిన సహాయం అందిస్తామని తెలిపారు. పిల్లల సమస్యలను దాచకుండ పంచాయతీకి తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచి సహాయం చేస్తామని గ్రామ ప్రజలకు సూచించారు. బాలల రక్షణే గ్రామ అభివృద్ధికి పునాది అని ప్రతి ఒక్క బిడ్డ చదువుకోవాలని సంతోషంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్స్ ఆశవర్కర్ లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

వెల్జాల్ గ్రామానికి 52 మందికి పెన్షన్ లు మంజూరు పత్రాలు అందజేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కా సి రెడ్డి నారాయణ రెడ్డి



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం: వెల్జాల్ గ్రామానికి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేసిన ఆసరా,గీత కార్మిక, ఒంటరి మహిళా 52 పెన్షన్లను మంజూరైనవి ఈరోజు లబ్ధిదారులకు ఆమనగల్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్లో పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఈ కార్యక్రమంలో వెల్జాల్ సర్పంచ్ వాన రాశి రాములమ్మ వెంకటేష్ ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ మాజీ ఎంపిటిసి మలేకేడి అంబాజీ, బి. నర్సింలు, అజీజ్ నాయకులు ఎండి ఆరిఫ్ , , ఎస్ విజయ్ కుమార్, వద్దే రాజు, టి కృష్ణయ్య గౌడ్, పులిజాల విష్ణు, పెంటయ్య గౌడ్, శంకరయ్య గౌడ్, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు....

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా భాస్కరరావుకు పలువురి పరామర్శ



తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 14

దమ్మపేట: మొద్దులగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దొడ్డా భాస్కరరావును మాజీ మండల ఉపాధ్యక్షుడు, వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ దారా మల్లికార్జునరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) నాయకుడు పండూరి వీరబాబు, సహకార సంఘం సంచాలకుడు చిన్నశెట్టి సత్యనారాయణతో పాటు పలువురు నాయకులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా చాచా నెహ్రూ జయంతి వేడుకలు



ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రావుల లావణ్య- శ్రీనివాస్ ఆధ్వర్యంలో చాచా నెహ్రూ 137 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి సర్పంచ్ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.స్వాతంత్ర్య సమరయోధుడిగా, స్వతంత్ర భారత తొలి ప్రధానమంత్రిగా నెహ్రూ దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, పారిశ్రామిక అభివృద్ధికి, విద్యా, వైద్య, వ్యవసాయ, శాస్త్ర సాంకేతిక రంగాల పురోగతికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు. అదేవిధంగా బాల గ్రామసభలో పిల్లలు తమ సమస్యలు, అవసరాలు, హక్కులు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సావిత్ర కోటయ్య, అంగన్వాడి టీచర్ దమయంతి, సంగీత, దేవ్ బాయి, ఆయా సుజాత, వార్డు సభ్యులు చిన్నన్న, జ్యోతి, సురేష్ ప్రమీల, సంతోష్, విడిసి సభ్యులు శ్రీనివాస్, మొగులాజి, ముత్యం, ఈజీఎస్ రాజేశ్వర్ తో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాంపూర్ గ్రామంలోనీ 28 మందికి పెన్షన్ పత్రాల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని పెన్షన్ అర్హత కలిగిన 28 మంది మహిళలకు తెలంగాణ ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఆసరా,గీత కార్మిక, ఒంటరి మహిళా పెన్షన్లను 28 మంది రాంపూర్ సంగాయపల్లి పెన్షన్ లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ , మరియు గ్రామ సెక్రెటరీ రవీందర్ చేతుల మీదుగా లబ్ధిదారులకు పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్ , గ్రామ సెక్రెటరీ రవీందర్ , రాంపూర్ చెరువు జనరల్ సెక్రెటరీ చిలుకం శేఖర్ , మాజీ టెంపుల్ చైర్మన్ మొక్తాల రాఘవేందర్ గౌడ్ , మరియు పింఛన్ లబ్ధిదారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

59 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల, టౌన్ నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నవంబర్ 14న భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జిల్లా లైబ్రరీ చైర్మెన్ సంఘనబట్ల దినేష్ పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుస్తక పఠనం ద్వారా జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథాలయాలు విద్యార్థుల విజ్ఞాన వికాసానికి ఎంతో దోహదపడతా యని అన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ విజ్ఞాన సంబంధిత పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్సీ బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు





కృషి చేయటం జరిగింది. గతంలో పోటీ పరీక్షలు లైబ్రరీ విద్యార్థుల కోరిక మేరకు భోజనం వసతి కల్పించడం జరిగిందని తెలిపారు. 1కోటి రూపాయలతో లైబ్రరీ భవనం మంజూరు చేసి దాదాపు నిర్మాణం పూర్తి చేయటం జరిగిందని విద్య తోనే వికాసం అని అన్నారు. గురుకుల పాఠశాలల్లో వసతులు లేక 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ మంజూరు చేసి పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. జిల్లా కేంద్రంలో లైబ్రరీ ప్రారం

భానికి లైబ్రరీ చైర్మెన్ చొరవ చూపాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి నా వంతుగా నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు గాజంగి నందయ్య మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ పాక్స్ చైర్మెన్ దామోదర్ రావు కౌన్సిలర్ మమత రామకృష్ణ రెడ్డి కార్యదర్శి శంకరయ్య టీపీసీసీ సెక్రెటరీ బండ శంకర్ సమిండ్ల శ్రీనివాస్ గట్టు సతీష్ పిట్ట ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

భారత వ్యతిరేక శక్తులతో భారత్ సమ్మిట్ నిర్వహించడం దారుణం



- బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి
- కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ
- అంబేద్కర్ చౌరస్తా వద్ద నల్ల జెండాలతో బీజేపీ నిరసన
- కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం
- రాష్ట్ర అభివృద్ధి కోసం పెట్టుబడులు తీసుకురావాలి తప్ప దేశ గౌరవాన్ని దిగజార్చకూడదు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ పేరుతో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌కు భారతదేశాన్ని వ్యతిరేకించే శక్తులను ఆహ్వానించడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తెలియజేస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి విమర్శించారు.జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్ల జెండాలతో ఆందోళన నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి పాత్రికేయులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడం, అభివృద్ధి సాధించడం లక్ష్యంగా భారత్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని చెబుతున్నారని, గతంలో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రాని



కి ఎన్ని పెట్టుబడులు వచ్చాయి? ఎన్ని పరిశ్రమలు ఏర్పాటయ్యాయి? ఎంతమందికి ఉపాధి లభించిందో ప్రజలకు స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు. భారత్ సమ్మిట్ పేరుతో విదేశాల నుంచి భారతదేశాన్ని వ్యతిరేకించే, దేశ సమగ్రతను ప్రశ్నించే శక్తులకు ఆహ్వానాలు పలకడం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయడం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీనికి మద్దతు తెలపడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసే వ్యక్తులకు అంతర్జాతీయ వేదిక కల్పించడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధికి, పెట్టుబడుల రాకకు, పరిశ్రమల ఏర్పాటుకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పెట్టుబడులు పెట్టే కంపెనీలను, పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి సమ్మిట్‌లు నిర్వహిస్తే స్వాగతిస్తామని, కానీ అభివృద్ధి పేరుతో భారతదేశ గౌరవాన్ని కించపరిచే శక్తులకు ప్రాధాన్యత కల్పించడాన్ని మాత్రం సహించేది లేదని హెచ్చరించారు.ప్రపంచ దేశాల్లో భారతదేశం తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్న తరుణంలో దేశ ఔన్నత్యానికి భంగం కలిగించే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించడం సరికాదన్నారు. తెలంగాణ అభివృద్ధి జరగాలి, పెట్టుబడులు రావాలి,



యువతకు ఉపాధి అవకాశాలు కలగాలి. అదే సమయంలో భారతదేశ గౌరవం, ప్రతిష్ఠకు భంగం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు: బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి సంటి మహేష్, పార్లమెంట్ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నాల తిరుపతిరెడ్డి, సిరికొండ శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు శీలం రాజు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఉడుగుల యాదగిరి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి జలపతి రెడ్డి, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కిరణ్ నాయక్, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు షేక్ సాబీర్, జిల్లా ధార్మిక సెల్ కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ , సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్, ముస్తాబాద్ మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి, గంభీరావుపేట మండల అధ్యక్షులు కోడె రమేష్, వీర్నపల్లి మండల అధ్యక్షులు లకుపతి నాయక్, చందుర్తి మండల అధ్యక్షులు మోకిలే విజయేందర్, కొనరావుపేట మండల అధ్యక్షులు మీరాల్కర్ బాలాజీ, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు వెన్నమనేని శ్రీధర్ రావుతో పాటు బీజేపీ రాష్ట్ర, జిల్లా, వివిధ మోర్చాల, మండల పదాధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

త్రివేణి ప్రాంగణంలో బాలల దినోత్సవ వేడుకలు



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 14

స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో పండిట్ జవహర్లాల్ నెహ్రూ 137 వ పుట్టినరోజును పురస్కరించుకొని బాలల దినోత్సవం వేడుకలులో వివిధ జాతీయ నాయకుల వేషధారణలు ఫ్యాన్సీ డ్రెస్సులలో విద్యార్థులు ఆలరించారు. విద్యారు





లలో ఉత్సాకత పెంపొందించే దిశలో భాగంగా వ్యాసరచన వ్యక్తిత్వ క్విజ్ పోటీలతో పాటు శారీరక దృఢత్వం కోసం కోకో కబడ్డీ వంటి రకాల క్రీడలు నిర్వహించి బృహమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల లో డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ బాబు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.విద్యార్థిని విద్యారు

లకు జవహర్ లాల్ నెహ్రూ జీవితాన్ని వివరించి ఆయనకు పిల్లల పట్ల ఉన్న ప్రేమ ను తెలియజేశారు. వారి ఆదర్శాలను అలవర్చుకోవాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ ప్రిన్సిపాల్ వీ. సూర్యనారాయణ మూర్తి శ్రీనివాస్ సింగ్,నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారులపై ధాన్యం ఆరబెడితే చర్యలు తప్పవు!

-ప్రమాదాలకు కారణం కావొద్దు..

-రైతులకుపాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరిక

పాపన్నపేట, నవంబర్ 14:(తెలంగాణ పత్రిక)

రహదారులపై ధాన్యం ఆరబెట్టి వాహనదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ రైతులకు సూచించారు. రహదారులు వాహనాల రాకపోకల కోసమేనని, ధాన్యం ఆరబెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. రహదారులపై ధాన్యం ఆరబెట్టి ప్రమాదాలకు కారణమైతే సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.శనివారం యూసుఫ్‌పేట వద్ద రహదారిపై ధాన్యం ఆరబెడుతున్న రైతులకు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. రహదారులపై ధాన్యం కుప్పలు పోయడం, ధాన్యం ఆరబెట్టడం వల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రహదారిపై ఆరబెట్టిన ధాన్యం వాహనదారులకు సరిగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ద్విచక్ర వాహనదారులు ధాన్యంపై ప్రయాణించే క్రమంలో అదుపుతప్పి కిందపడితే ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పంటను కాపాడుకునే క్రమంలో ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించవద్దని రైతులకు హితవు పలికారు. రహదారులకు దూరంగా పొలాల్లో లేదా ఇతర అనువైన ప్రదేశాల్లోనే ధాన్యం ఆరబెట్టుకోవాలని సూచించారు.రహదారులపై ధాన్యంఆరబెట్టిప్రమాదాలకు



కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ హేచ్చరించారు. రైతులు పోలీసుల సూచనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలనివారణకుసహకరించాలని ఆయన కోరారు.ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

ప్రతి చిన్నారికి తన కలల సాకారం చేసుకునే అవకాశం కల్పించాలి







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 14 షేఖ్ అబ్దుల్ బాసిత్, కరస్పాండెంట్ మోడ్రన్ ఇఖ్రా స్కూల్. ప్రతి చిన్నారికీ తనదైన ఆసక్తి, ప్రతిభ ఉంటాయని వారి ఆసక్తులను గమనించి ప్రోత్సహిస్తే వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని. వారు అడిగే ప్రశ్నలను ఓపికగా వినడం, తప్పుల నుంచి నేర్చుకునే అవకాశం కల్పించడం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చేయగల గొప్ప సహాయని కొత్తగూడెం కార్పోరేషన్ 12 వ వార్డు లోని సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్ర మంలో ఆయన మాట్లాడుతూ , శనివారం పిల్లల ఆనందాన్ని పంచుకోవడంతో పాటు, వారి బంగారు భవిష్యత్తు కోసం మనం ఏమి చేయగలమో ఆలోచి ంచే సంద ర్భం అని అన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు మంచి చదువుతో పాటు పోషకాహారం, ఆటలు, భద్రత, ప్రేమతో కూడిన వాతావరణం అవసరం. నిజాయితీ, దయ, ఇతరులకు సహాయం చేసే గుణం చిన్నప్పటి నుంచే అలవడితే, వారు బాధ్యతగల పౌరులుగా ఎదుగుతారని అన్నారు. ప్రతి చిన్నారి ఆనందంగా బాల్యాన్ని గడపాలని, తన కలలను సాకారం చేసుకునే అవకాశాలు పొందేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ సందర్భంగా చిన్నారులు తెలుగు, ఇంగ్లీష్ , హిందీ, ఉర్దూ భాషల్లో చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, సెల్ ఫోన్ల విద్యార్థుల చదువు మీద చూపుతున్న ప్రభావాలను, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా బాగా చదువుకుని సమాజానికి ఎలాఉప యోగపడతెలియ జేస్తు చదువు విలువ అనే నాటికలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధా నోపాధ్యా యురాలు పర్వీన్ సుల్తానా, లక్ష్మీ ప్రసన్న, సల్మా, నాజీయా, సరస్వతీ, నస్రత్, విజయలక్ష్మీ, అనీ త, ఖాజా జేఫీషా, లతీఫా, తదితరులు పాల్గొన్నారు.

లర్నింగ్ తో ఎర్నింగ్ చేయవచ్చు: సుధా ప్రిన్సిపాల్ విజయ్ కుమార్







-ఎమ్మెల్యే పాత్రలో ముస్కు సహస్ర రెడ్డి

-సుధా స్కూల్లో ఘనంగా స్వయంపాలన, చిల్డ్రన్స్ డే వేడుక

పాలకుర్తి నవంబర్ 14(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా టెక్నో స్కూల్లో అంగరంగ వైభవంగా చాచా నెహ్రూ బర్తడే తోపాటు స్వయంపాలన దినోత్సవాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేష ధారణలతో పాఠశాలలో పండుగ వాతావరణాన్ని నెల కొల్పారు. స్వయంపాలన దినోత్సవం లో భాగంగా పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి విద్యార్థులకు విద్యా బోధన చేశారు. స్పెషల్ గెటప్ లో పాలకుర్తి ఎమ్మెల్యేగా సహస్ర రెడ్డి విద్యార్థులతో మమేకమై విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యా యులుగా వివిధ తరగతులకు విద్యాబోధన చేసిన విద్యార్థులు మాట్లాడుతూ.. విద్యా బోధన చేయడం విద్యార్థులను 40 నిమిషాలు నిశ్శబ్దంగా ఉంచడం కష్టంతో కూడిన పని అని ఇప్పటినుండి మేము సమ యపాలనను,, క్రమశిక్షణను పాటిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ.. చాచా నెహ్రూ బర్తడే శు భాకాంక్షలు విద్యార్థులకు తెలిపి ప్రతి విద్యార్థి సమయపాలనతో పాటు క్రమశిక్షణను కలిగి ఉండి లర్నింగ్తో ఎర్నింగ్ చేయవచ్చని విద్యార్థులకు వివరిం చారు. లర్నింగ్ లేనిది ఎర్నింగ్ రాదని ఇది విద్యా ర్థులు జీవితంలో గుర్తుంచుకోవాలని వివరించారు. స్వయం పాలనలో భాగంగా పాఠశాల ప్రిన్సిపాల్ గా అప్సా షరీన్, వైస్ ప్రిన్సిపాల్ గా కడార్ల కౌశిక్, జిల్లా కలెక్టర్ గా సాన్విక,డీఈఓ గా వైష్ణవి, ఎంఈఓ గా వినయ్ కుమార్, ఎమ్మార్వో గా సింధు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రత్యేక పాత్రలో సహస్ర రెడ్డి పాల్గొన్నారు. ఇంకా విద్యార్థులు వరుణ్, అశ్వద్, శివ కేశవ, హర్షవర్ధన్, ధరణి, పీఇటిగా శశిప్రభ, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి





- ప్రణాళిక ప్రకారం ఒక్కో పనికి గడువు విధించి..ముందుకు వెళ్లాలి.
- పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై సమీక్ష,
- క్షేత్రస్థాయిలో పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,
- జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు. వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వీటీఏడీఏ ఆద్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనుల పై భీమేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారుతో కలిసి. సమీక్ష సమావేశం నిర్వహించి. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు.అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ సీఈ, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారు, స్థపతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి. అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో ప్రతి దానికి గడువు విధించి. పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్, గణేష్, స్ట్రక్చర్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు ఉన్నారు.



నిరసనకు సిద్ధమైన భాజపా నాయకుల ముందస్తు అరెస్టు



పాలకుర్తి నవంబర్ 14(తెలంగాణ పత్రిక): భారత్ సమ్మిట్ లో పాల్గొనడానికి విచ్చేసిన రాహుల్ గాంధీ దేశాన్ని విభజించే ధోరణికి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో అహింస మార్గంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపడానికి బయలుదేరడానికి సిద్ధమైన భారతీయ జనతా పార్టీ నాయకులను పాలకుర్తి పోలీసులు ఉదయాన్నే వారి ఇంటి వద్దకు వెళ్లి ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మారం రవికుమార్ జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్ తో కలిసి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపడానికి ప్రతి ఒక్క వ్యక్తికి రాజ్యాంగం హక్కులను కల్పించింది అని ఈ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు భయపడి నిరసన తెలుపకుండా ముందస్తుగా పోలీసులతో అరెస్టులు చేపించడం అప్రజ స్వామి కం అని ఈ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై ఉద్యమం చేయకుండా ఆపలేరని రాబోయే రోజులలో మరిన్ని ఉద్యమాలు చేపడుతామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్ వేల్పుల దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

లింగారావుపల్లిలో 20 మందికి చేయూత పెన్షన్లు మంజూరు



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులు అందజేసిన సర్పంచ్ కాను శ్రీనివాస్ రెడ్డి తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నూతనంగా 20 మందికి చేయూత పెన్షన్లు మంజూరయ్యాయి. వీరిలో 14 మంది వితంతువులు, ఐదుగురు దివ్యాంగులు, ఒక ఒంటరి మహిళ ఉన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ కాను శ్రీనివాస్ రెడ్డి పెన్షన్ మంజూరు ఉత్తర్వులను ప్రొసీడిం గ్స్అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. చేయూత పెన్షన్లు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. నూతనంగా పెన్షన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

-బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఆత్మకూరు, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక): దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినులు ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతులు నిర్వహించి తమ ప్రతిభాపాటవాలను చాటుకున్నారు. ఉపాధ్యాయుల పాత్రలను సమర్థవ ంతంగా పోషిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థినుల ప్రతిభను విజిలెన్స్ అధికారులు ఎం.డి. అక్బర్, ఎం.డి. పాషా, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత అభినందించారు. అనంతరం విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యే క ఆకర్షణగా నిలిచి అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

నూతన చేయూత పెన్షన్ ప్రొసీడింగ్స్ పంపిణీ



ధర్మసాగర్, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల ప్రొసీడింగ్స్‌ను గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం కొమరమ్మ , ఎంపీఓ అష్టల్ పాషా, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి ,కారోబార్,పెన్షన్ లబ్ధిదారులు,గీత కార్మికులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రధన గ్రామంలో 31 మందికి పింఛన్ పత్రాల పంపిణీ



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

వితంతువులు, ఒంటరి మహిళలు, గౌడ కులస్తులకు పింఛన్ పత్రాలు అందజేత తలకొండపల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన 31.మంది లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు. వీరిలో వితంతువులు, ఒంటరి మహిళలు, గౌడ కులస్తులు ఉన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్నిడ్ల రాజేందర్ రెడ్డి, మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఈయన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వము పింఛన్లు మంజూరు చేసిందని ఒంటరి మహిళలు వృద్ధాప్య పెన్షన్లు గౌడ కులస్తులకు ప్రభుత్వము అన్ని విధాల ఆదుకున్నదని త్వరలో విద్యాపై పెన్షన్స్ కూడా ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఆయన తెలిపారుమాజీ ఎంపీటీసీ రాములు తదితరులు లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. పింఛన్లు మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికతకు,సామాజిక ఐక్యతకు ప్రతీక కార్తీక వన మహోత్సవం

--రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, నవంబర్, 14, తెలంగాణ పత్రిక.

ఆధ్యాత్మికతకు,సామాజిక ఐక్యతకు ప్రతీక కార్తీక వన మహోత్సవం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు... వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వేములవాడ అర్బన్ అగ్రహారంలోని ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ఆది శ్రీనివాస్‌కు ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికి, శాలువాతో సత్కరించారు.అనంతరం విప్ ఆంజనేయ స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..రాష్ట్ర ప్రభుత్వ విప్ మాట్లాడుతూ కార్తీక మాసం భక్తి, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక సంప్రదాయాలకు ప్రత్యేకమైనదని, ఈ పవిత్ర మాసంలో నిర్వహించే వన మహోత్సవాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంతో పాటు ప్రజల మధ్య ఆత్మీయత, అనుబంధాలు, సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు...ఇటువంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సమాజంలో సద్భావనను పెంపొందిస్తూ, మన సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతాయని తెలిపారు.

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి



-ప్రణాళిక ప్రకారం ఒక్కో పనికి గడువు విధించి .. ముందుకు వెళ్లాలి
-పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలి
-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
-రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై సమీక్ష, క్షేత్రస్థాయిలో పరిశీలించిన దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

వేములవాడ, నవంబర్,14, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో వేములవాడ టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (వీటీఏడీఏ) ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనుల పై భీమేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ లో శనివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఆర్ అండ్ బీ సీఈ రాజేశ్వర్ రెడ్డి, ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారుతో కలిసి .. సమీక్ష సమావేశం నిర్వహించి.. ఇప్పటి వరకు పూర్తి చేసిన పనులపై ఆరా తీశారు. అనంతరం రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను దేవాదాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్ అండ్ బీ సీఈ,





ఆర్కిటెక్ట్, ధార్మిక సలహాదారు, స్థపతులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి.. అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనుల్లో ప్రతి దానికి గడువు విధించి.. పూర్తి చేస్తూ ముందుకు వెళ్లాలని ఆదేశించారు. పనులకు అనుగుణంగా కార్మికుల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం అన్ని పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, స్థపతులు జయేంద్రన్, గణేష్, స్ట్రక్చర్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ జయంత్ తదితరులు ఉన్నారు.

దమ్మపేట పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 14

దమ్మపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నాడు బాలల దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి స్వయం పాలన దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమలత గారి ఆధ్వర్యంలో, తొమ్మిది మరియు పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రతి సబ్జెక్టుకు ఒక్కో విద్యార్థిని ఉపాధ్యాయుడిగా కేటాయించి తరగతులను విజయవంతంగా నిర్వహించారు. కంప్యూటర్, కళలు, వ్యాయామం, చేతిపనులు మరియు పాఠశాలలోని వివిధ విభాగాలలో విద్యార్థులే ఉపాధ్యాయ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. బాలల దినోత్సవ ముగింపు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉషారాణి,





పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీలత, పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయ విద్యార్థులకు మరియు సిబ్బందికి బహుమతులు అందజేసి అభినందించారు.

సిరిసిల్ల పురపాలక సంఘం నిర్వహిస్తున్న అభివృద్ధి పనులకు

- భూమి పూజా నిర్వహించి పనులను ప్రారంభించిన
- పురపాలక సంఘం చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి.

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ చక్రపాణి మాట్లాడుతూ. స్థానిక శాంతినగర్ 2వ వార్డులోని ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంలో భాగంగా మురికి నీటి కచ్చ కాలువ సమస్యను రెండవ వార్డ్ కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు మా దృష్టికి తీసుకురాగా క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య తీవ్రత దృష్ట్యా పక్క సీసీ మురికి నీటి కాలువ నిర్మించడం కోసం మున్సిపల్ యొక్క జనరల్ నిధులనుండి మూడు లక్షల రూపాయలు కేటాయించుకొని తదుపరి. నూతన ఈ సీసీ మురికినీటి ప్రవాహ కాలువ నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజల మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తూ మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో చర్చిస్తూ దశల వారీగా ఒక ప్రణాళిక బద్ధంగా సిరిసిల్ల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తూ సిరిసిల్లలో శానిటేషన్ తదితర మున్సిపల్ సేవలను పారదర్శకంగా అందిస్తూ సిరిసిల్ల ను ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దెల కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్, కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, కూర భాగ్యలక్ష్మి దేవరాజ్ , గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్, ఎలుక వెంకటేశం ,అడిచెర్ల రూప సాయి కృష్ణ , బత్తుల రమేష్ , రిక్కమల్లె రజిత సంపత్ , అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజు, మాజీ కౌన్సిలర్ రిక్కమల్లె సంపత్ మొదలగు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొని నెహ్రూ పూలమాలతో ఘన నివాళులర్పించారు..



ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తప్పవు

-ట్రాన్స్‌జెండర్లకు పోలీసుల హెచ్చరిక

వేములవాడ, నవంబర్, 14, తెలంగాణ పత్రిక.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని వేములవాడ పోలీసులు హెచ్చరించారు. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు ఈరోజు వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ట్రాన్స్‌జెండర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు ఇతర దేవాలయాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించరాదని సూచించారు. శాపనార్థాలు పెట్టడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం, శుభకార్యాల వద్ద అక్రమ వసూళ్లకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఫిర్యాదులు వస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ట్రాన్స్‌జెండర్ల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. వారిని





ఎవరైనా వేధించినా, అవమానించినా ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (ప్రొటెక్షన్ ఆఫ్ రైట్స్) యాక్ట్, 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ సమస్యలను ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా తెలియజేయాలని సూచించారు.ఈ సమావేశంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

గిగ్ కార్మికులకు సామాజిక భద్రత - భరోసా కల్పించినది కాంగ్రెస్ ప్రభుత్వమే.

-గిగ్ వర్కర్ల సంక్షేమ బోర్డును ప్రారంభించిన రాహుల్ గాంధీ

హైదరాబాద్, నవంబర్ 14. (జూబ్లీ హిల్స్, తెలంగాణ పత్రిక):





తెలంగాణ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం గిగ్ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక చట్టం తీసుకువచ్చి, వారి సామాజిక భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీలోని జయభేరి గ్రౌండ్స్‌లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ బోర్డును ప్రారంభించారు. ఈ చట్టం ద్వారా గిగ్ కార్మికులకు రూ.5 లక్షల జీవిత బీమా, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు వైద్య భద్రత కల్పించనున్నారు. ఈ సందర్భంగా ప్రమాదంలో మరణించిన డెలివరీ కార్మికులు సందీప్, శ్యామ్ కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం చెక్కులను అందజేశారు. అనంతరం దేశ ప్రప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ.. సంక్షేమ పథకాల అమలులో అగ్రస్థానం

-డిసెంబర్ 9న ఖమ్మం పర్యటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మూడు కీలక అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

-నాలుగున్నర లక్షల మందికి కొత్తగా పింఛన్లు మంజూరు

-ఇందిరమ్మ రాజ్యంలో 45 లక్షల మందికి పింఛన్లు

-సాగునీరు, తాగునీటి సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

తెలంగాణ పత్రిక దమ్మపేట నవంబర్ 14

ఖమ్మం: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన నూతన పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పింఛను మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా నాలుగున్నర లక్షల మందికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసిందని, ఇందిరమ్మ రాజ్యంలో మొత్తం 45 లక్షల మందికి పింఛన్లు అందుతున్నాయని తెలిపారు. వృద్ధులు తమ పిల్లలపై ఆధారపడకుండా ఆత్మగౌరవంతో జీవించాలన్నదే చేయూత పింఛన్ల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి పథకాలతో ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందన్నారు.

డిసెంబర్ 9న ముఖ్యమంత్రి ఖమ్మం పర్యటన

ఈ నెల 9వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ సందర్భంగా వెలుగుమట్లలో నిర్మించిన నమూనా కాలనీ, మున్నేరు నదిపై నిర్మించిన తీగల వంతెన, మిర్చి మార్కెట్‌లను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు ఖమ్మం నగర ప్రగతికి మరింత దోహదపడతాయని అన్నారు.

రైతుల పంటలను కాపాడేందుకు గోదావరి జలాల మళ్లింపు

ఎల్‌నినో ప్రభావంతో నాగార్జునసాగర్ నుంచి ఆశించిన స్థాయిలో నీరు అందకపోయినా, ఖమ్మం జిల్లాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. సాగర్ ఆయకట్టు పరిధిలోని సుమారు లక్షన్నర ఎకరాల పంటలను గోదావరి జలాలను మళ్లించడం ద్వారా కాపాడగలిగామని వివరించారు. ఇటీవల సంభవించిన మురసు తుపాను కారణంగా రైతులు చేతికందిన పంటలను కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఖమ్మం నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

ఖమ్మం నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. నగరంలోని కాలిబాటలపై ఆక్రమణలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కాలిబాటలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యమిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

-55వ, డివిజన్ కూలి లైన్ లొ మంజూరైన పెన్షన్ మంజూరి పత్రాలు లబ్ధిదారులకు అందజేత.

-డిసిసి అధికార ప్రతినిధి వై శ్రీనివాస్ రెడ్డి.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 14

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన వితంతు, వికలాంగ, ఒంటరి మహిళలు, గీత చేనేత దయా లసిస్ తో బాధపడుతున్న వారికి 4:50 లక్షల మందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపెన్షన్లు మంజూరు చేయటం పేదల జీవితాలలో వెలుగు నింపటమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతి శ్రీనివాస్ రెడ్డి 55వ డివిజన్ కార్పొరేటర్ సింగర్ హరిహరన్ లు చెప్పారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 55వ, డివిజన్లో మంజూరైన 39 మంది లబ్ధిదారులకు చేయూత పెన్షన్స్ మంజూరి పత్రాలను వారు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి



నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చిన ప్రజలకు ఇచ్చిన హామీలను.. ఉచిత బస్సు, ఉచిత కరెంటు, గ్యాస్, ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు, అందరికీ రేషన్ కార్డులు, సన్న బియ్యం, చేయూత పెన్షన్లు, రైతులకు రైతు భరోసా, ఉచిత విద్య, వైద్యం, భీమా, పది లక్షల ఆరోగ్యశ్రీ ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను ఒకదాని వెంట ఒకటి అమరచేస్తూ అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు కళ్ళతో ముందుకు



సాగుతుందని చెప్పారు. త్వరలోనే ఈనెల 19వ తేదీన భారత మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పేదలందరికీ ఐదు లక్షల రూపాయలతో జీవిత బీమా పథకాన్ని ప్రజా ప్రభుత్వం కల్పిస్తున్నట్లు వారు వెల్లడించారు సందర్భంగా డివిజన్ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్న వై. శ్రీనివాస్ రెడ్డిని, కార్పొరేటర్ సింగర హరిహరన్ ని డివిజన్ పెద్దలు మహిళ సోదరీ మణులు అభినందించారు.

కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

-1,500 మందికి పైగా నిరుద్యోగ యువత హాజరు 750 మందికి ఉద్యోగ అవకాశాలు

జగిత్యాల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

మెట్‌పల్లి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో మెట్‌పల్లిలోని వెంకట్ రెడ్డి గార్డెన్స్ లో జాబ్ మేళాను నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 1,500 మందికి పైగా నిరుద్యోగ యువత విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేవలం విద్యను అందించడం మాత్రమే కాకుండ యువతకు తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా సుమారు 750



మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని ఎమ్మెల్యే వెల్లడించారు. హైదరాబాద్‌తో పాటు వివిధ ప్రాంతాల్లోని ప్రముఖ కంపెనీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషంగా ఉందన్నారు. యువత ఉద్యోగాల కోసం ఇతర పదేశాలకు వెళ్లి ఇబ్బందులు



పడకుండ స్థానికంగానే ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించి వారికి అండగా నిలుస్తామని తెలిపారు. యువత ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ యువత భవిష్యత్తుకు భరోసా కల్పించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

కార్తీక మాసం సందర్భంగా జగిత్యాల నుంచి అరుణాచలానికి ప్రత్యేక యాత్ర బస్సు

-జగిత్యాల డిపో మేనేజర్ రమేష్ వివరాల వెల్లడి

జగిత్యాల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ప్రత్యేకంగా జగిత్యాల ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నవంబర్ 22 న అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ ఆధ్యాత్మిక యాత్ర బస్సును నడపనున్నట్లు జగిత్యాల డిపో మేనేజర్ రమేష్ తెలిపారు. ఈ యాత్రలో భాగంగా భక్తులకు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచలేశ్వర స్వామి ఆలయం మరియు గద్వాల్ జోగులాంబ అమ్మవారి ఆలయాలను దర్శించుకునే అవకాశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 22 వ తేదీ (ఆదివారం) మధ్యాహ్నం 12:30 గంటలకు జగిత్యాల ఆర్టీసీ డిపో నుండి ఈ యాత్ర ప్రారంభమై కరీంనగర్ సిద్దిపేట హైదరాబాద్ మీదుగా వెళ్తుందని వివరించారు. 23 వ తేదీ ఉదయం కాణిపాకం సాయంత్రం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం అనంతరం 24 న వేకువజామున అరుణాచలం చేరుకుంటుందని తెలిపారు. 24వ తేదీ రాత్రి అరుణాచలేశ్వర స్వామి దర్శనానంతరం బయలుదేరి 25 న ఉదయం గద్వాల్ జోగులాంబ అమ్మవారి దర్శనం చేసుకుని అదే రోజు రాత్రి తిరిగి జగిత్యాల చేరుకుంటుందని డిపో మేనేజర్ వెల్లడించారు. ఈ నాలుగు పుణ్యక్షేత్రాల యాత్రకు పెద్దలకు రూ. 4,800/- పిల్లలకు రూ. 3,750/- టికెట్ ధరగా నిర్ణయించినట్లు తెలిపారు. ఆలయాల్లోని దర్శన టికెట్లు భోజన ఖర్చులు భక్తులే భరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఆసక్తి గల భక్తులు ముందస్తు రిజర్వేషన్ (ఓపిఆర్ఎస్ నంబర్: 95500) కోసం 9440281672, 9440521412, 9959225925, 9959262620 నంబర్లను సంప్రదించి సీట్లు బుక్ చేసుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రమేష్ తెలిపారు.

కార్తీక వన మహోత్సవంలో పాల్గొన్న చల్మెడ లక్ష్మీనరసింహారావు



వేములవాడ, నవంబర్, 14, తెలంగాణ పత్రిక.

వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అగ్రహారం ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో నిర్వహించిన కార్తీక వన మహోత్సవ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆయనకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం ఆర్యవైశ్య సోదరులతో కలిసి వనభోజన కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ.

కార్తీక మాసంలో ఇలాంటి సామూహిక వనభోజన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సోదరభావం, ఐక్యత, ఆత్మీయ అనుబంధాలు మరింత బలపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, ముత్త మహేష్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, లైశెట్టి మల్లేశం, జంగిటి సంజీవ్, ప్రేమ్ చారి, ఆర్యవైశ్య నాయకులు మాడిశెట్టి కృపాల్, చేపూరి రవీందర్, పైడి శ్రీనివాస్, డాక్టర్ మనోహర్, గంప మణికంఠ, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవాలు

- వార్షికోత్సవాలకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కేటీఆర్ కు ఆహ్వానం



రాజన్న సిరిసిల్ల తెలంగాణ పత్రిక నవంబర్ 14: జిల్లాలో

ఎల్లారెడ్డిపేట లోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ సభ్యులు బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, న్యాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు ఆధ్వర్యంలో కెటిఆర్ ను కలిసి కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తో పాటు మీసంరాజం,వెంకటరెడ్డి, అజ్జు, సందీప్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కు ఆహ్వాన పత్రిక అందించి, శాలువాతో సత్కరించి ఆహ్వానించారు. ఈ నెల 19 నుంచి 24 వరకు జరిగే భకోత్సవాలు వైభవంగా జరపాలని కేటిఆర్ సూచించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

-మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్



ముధోల్: 25నవంబర్(తెలంగాణ పత్రిక):

నిరుపేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం గా కృషి చేస్తుందని ముధోల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నారాయణరావు పటేల్ అన్నారు. శనివారం బైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి సీఎం రేవంత్ రెడ్డి సహాయనిధి కి దరఖాస్తులు చేసుకున్న సకాలం లో చెక్కులను పంపిణీ చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 30 మంది కి రూ.11 లక్షల చెక్కులను పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. ముధోల్ మండలంలోని నారాయణ కు రూ .33500, అష్ట గ్రామానికి చెందిన బొంగు మురళికి రూ.60వేలు అందజేసినట్లు తెలిపారు.ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్, భోజరామ్ పటేల్, చంద్రకాంత్ పటేల్, రావుల గంగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, ప్రకాష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

బాలల భవిష్యత్తుకు ప్రోత్సాహం అందించడమే మన బాధ్యత

-సర్పంచ్ బోడిగే లింగస్వామి.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబర్ 14.

చిన్నారులతో ఆత్మీయంగా బాలల దినోత్సవ వేడుకలు బాలల నవ్వుల్లోనే రేపటి భారత భవిష్యత్తు దాగి ఉందని, వారి కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించాలని గ్రామ సర్పంచ్ బోడిగే లింగస్వామి అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద చిన్నారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి, వారికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల విద్య, అభివృద్ధి, భవిష్యత్తుపై ప్రత్యేకంగా మాట్లా డారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, ఆశా వర్కర్, గ్రామ పెద్దలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు ఎస్సై కుమారస్వామికి ముదిరాజ్ సంఘం నాయకుల మర్యాదపూర్వక కలయిక



ఆత్మకూరు, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై కుమారస్వామిని శనివారం ముదిరాజ్ సంఘం నాయకులు, కుల పెద్దమనుషులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై కుమారస్వామికి శాలువాతో సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బయ్య రవికుమార్, ఉపసర్పంచ్ భాష బోయిన పైడి, రామకృష్ణ, వెంకటరమణ, సతీష్, బిక్షపతి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను పాలకుర్తి లోనే ఏర్పాటు చేయాలి

-భాజపా జిల్లా సీనియర్ నాయకులు దొంగరి మహేందర్

పాలకుర్తి నవంబర్ 14(తెలంగాణ పత్రిక):



ప్రభుత్వము ఇటీవల కాలంలో నియోజక వర్గానికి ఒక యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి పాలకుర్తి నియోజ కవర్గం కు కేటాయించిన స్కూల్ను నియోజకవర్గ కేంద్రమైనటువంటి పాలకుర్తిలో ప్రభుత్వ స్థలము అనుకూలంగా ఉన్నదని దానికి స్థలాన్ని ఇవ్వడానికి రైతులు కూడా సుముఖంగా ఉన్నారు కాబట్టి ఎంగ్ ఇండియా స్కూల్ ను పాలకుర్తి కేంద్రంగా ఏర్పాటు చేయాలని అట్టి స్కూల్ వల్ల నియోజకవర్గ కేంద్రంలో విద్యా విలువలు పెరగడమే కాకుండా నియోజకవర్గంలోని ప్రతి పేద విద్యార్థి చదువుకోవడానికి అనుకూలంగా ఉంటుందని, విద్యా వృద్ధి చెందుతేనే ఉద్యోగాలు పొందుతారని దానివల్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని భారతీయ జనతా పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగరి మహేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . నియోజకవర్గ కేంద్రం అయినప్పటికీ కనీసం జూనియర్ డిగ్రీ ఐటిఐ పాలిటెక్నిక్ వంటి కళాశాలలో లేకపోవడం సిగ్గుచేటని ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యురాలు చొరవచూపి పాలకుర్తి లోనే యంగ్ ఇండియా స్కూలును ఏర్పాటు చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ఉద్యమం చేస్తుందని అన్నారు.

నిమిషాలతో పోరాడి యువతి మెదడును కాపాడిన భద్రాద్రి ప్రభుత్వ ఆసుపత్రులు

-గోల్డెన్ అవర్‌లో సత్వర చికిత్సతో పక్షవాత బాధితురాలికి ఉపశమనం.

-కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అత్యాధునిక వైద్యం.. ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయంతో సత్ఫలితం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 14

ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రతి నిమిషం ఎంత విలువైనదో.. వైద్య సేవల్లో సకాలంలో తీసుకునే నిర్ణయం ఒక మనిషి జీవితాన్ని ఎంతగా మార్చగలదో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య బృందాలు నిరూపించాయి. అకస్మాత్తుగా పక్షవాతానికి గురైన 29 ఏళ్ల యువతికి నిర్ణీత చికిత్సా వ్యవధిలోనే అత్యాధునిక వైద్యం అందించి, పూర్తిగా చచ్చుబడిన కుడి చేయి, కాలి కదలికలను గణనీయంగా మెరుగుపరిచారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోనూ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆధునిక వైద్య సేవలు అందించగలమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

సత్వర గుర్తింపు.. ఆలస్యం లేని తరలింపు.

మణుగూరుకు చెందిన రాజని (29) అనే యువతికి ఉదయం 10.30 గంటల ప్రాంతంలో అకస్మాత్తుగా మాట తడబడటం, కుడి చేయి, కాలు చచ్చుబడిపోవడం వంటి పక్షవాత లక్షణాలు కనిపించాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను మణుగూరు ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సాయి కుమార్ పరిస్థితి తీవ్రతను వెంటనే గుర్తించి, ఏమాత్రం ఆలస్యం చేయకుండా సీటీ స్కాన్, ఐసీయూ సదుపాయాలు అందుబాటులో ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. ఈ క్రమంలో మణుగూరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రామకృష్ణ ముందస్తుగా భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ తేజస్వి గద్దెతో సంప్రదించి, రోగి పరిస్థితిని వివరించారు. దీంతో భద్రాచలం ఆసుపత్రి వైద్య బృందం అప్రమత్తమై అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసింది. ఫలితంగా రోగి ఆసుపత్రికి చేరుకున్న వెంటనే చికిత్స ప్రారంభించే అవకాశం ఏర్పడింది.

సీటీ స్కాన్‌తో నిర్ధారణ.. ఉచిత ప్రాణరక్షక ఇంజెక్షన్‌తో మెరుగైన ఫలితం.

భద్రాచలం ఏరియా ఆసుపత్రికి చేరుకున్న వెంటనే వైద్యులు మెదడుకు సీటీ స్కాన్ నిర్వహించి రక్తస్రావం లేదని నిర్ధారించారు. లక్షణాలు ప్రారంభమైన సమయం నుంచి నాలుగున్నర గంటల చికిత్సా వ్యవధిలోనే ఉండటంతో, వైద్యపరమైన అర్హతలను పరిశీలించిన అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రక్తనాళంలో ఏర్పడిన రక్తపు గడ్డను కరిగించే అత్యాధునిక 'టెనెక్టెప్లేజ్' ఇంజెక్షన్‌ను అందించారు. చికిత్సకు యువతి శరీరం సానుకూలంగా స్పందించింది. చికిత్సకు ముందు పూర్తిగా చచ్చుబడిన కుడి చేయి, కాలి కదలికలు గణనీయంగా మెరుగుపడ్డాయి. కండరాల శక్తి వైద్యపరమైన అంచనాలో 0/5 స్థాయి నుంచి 4+/5 స్థాయికి చేరింది. ప్రస్తుతం యువతి వైద్యుల నిరంతర పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది.

గోల్డెన్ అవర్.. ప్రతి నిమిషం విలువైనదే!

పక్షవాతం (స్ట్రోక్) వచ్చినప్పుడు తొలి నాలుగున్నర గంటలు చికిత్సకు అత్యంత కీలకమైన సమయం. దీనినే వైద్య పరిభాషలో 'గోల్డెన్ విండో'గా పేర్కొంటారు. ఈ



సమయంలో అర్హులైన రోగులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, రక్తనాళాల్లో ఏర్పడిన గడ్డలను కరిగించే చికిత్స అందిస్తే మెదడులోని మరింత భాగం దెబ్బతినకుండా కాపాడటంతో పాటు దీర్ఘకాలిక వైకల్యాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. ప్రతి నిమిషం ఆలస్యమైనా మెదడులోని లక్షలాది నాడీ కణాలు దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. అందువల్ల ముఖం ఒకవైపు వాలిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రికి చేరుకోవాలి. అవసరమైతే మెరుగైన చికిత్స అందించే కేంద్రానికి ఏమాత్రం జాప్యం లేకుండా తరలించాలి. ఈ ఘటనలో మణుగూరు వైద్యుల తక్షణ స్పందన, భద్రాచలం వైద్యుల ముందస్తు సన్నద్ధత, వేగవంతమైన చికిత్స.. గోల్డెన్ విండో ప్రాధాన్యతను స్పష్టంగా చాటిచెప్పాయి.

రూ.45 వేల విలువైన ఇంజెక్షన్.. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా!

మరో విశేషమేమిటంటే, బహిరంగ మార్కెట్లో సుమారు రూ.45 వేల విలువ చేసే ఈ ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను ప్రభుత్వ వైద్య సేవల్లో భాగంగా రోగికి ఉచితంగా అందించారు. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ఖరీదైన, అత్యాధునిక వైద్య చికిత్సలను సైతం ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదలకు అందుబాటులోకి తీసుకురావడం ఈ ఘటనలో మరో విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి (డి సి హెచ్ ఎస్) డాక్టర్ జి. రవి బాబు, మణుగూరు, భద్రాచలం ఏరియా ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో విధి నిర్వహణకు మాత్రమే పరిమితం కాకుండా, రోగి ప్రాణాన్ని కాపాడాలనే తపనతో సమయస్ఫూర్తిగా వ్యవహరించిన వైద్య బృందాల అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఆసుపత్రుల మధ్య సమన్వయం, వైద్యుల తక్షణ నిర్ణయాలు, సిబ్బంది నిబద్ధత కలిస్తే మారుమూల ప్రాంతాల్లోనూ అత్యున్నత వైద్య ఫలితాలు సాధించవచ్చని ఈ ఘటన నిరూపించిందన్నారు. భౌగోళికంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్నప్పటికీ, సమన్వయంతో పనిచేస్తే ఆధునిక వైద్య సేవలను ప్రజలకు చేరువ చేయవచ్చని భద్రాద్రి ప్రభుత్వ ఆసుపత్రులు మరోసారి నిరూపించాయి. ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లే ఆర్థిక స్థోమత లేని పేదలకు ప్రభుత్వ ఆసుపత్రులే అండగా నిలుస్తున్నాయనే నమ్మకాన్ని ఈ సంఘటన మరింత బలపరిచింది.

హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలి

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దు..

- కాంగ్రెస్ ప్రభుత్వంపై కంచర్ల రవి గౌడ్ ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:

ఉస్మానియా యూనివర్సిటీ హాస్టళ్ల మూసివేత నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించు కోవాలని. టీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, వారిని మరింత ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులు తమ హాస్టల్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆందోళన ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ విద్యార్థులకు హాస్టళ్లు ఎంతో



కీలకమని, అలాంటి వసతి సౌకర్యాలను మూసివేయాలని చూడటం వారి భవిష్యత్తుపై ప్రభావం చూపుతుందన్నారు. యూనివర్సిటీలోని ఈ-1, ఈ-2, డీ-బ్లాక్ హాస్టళ్లలో విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులకు గురిచేయడం సమంజసం కాదన్నారు. విద్యుత్, తాగునీరు వంటి మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. నేడు ఉద్యోగాల కోసం నిరంతరం శ్రమిస్తున్న విద్యార్థుల సమస్యలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల ఆందోళనలను అర్థం చేసుకొని, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. హాస్టళ్లను యథావిధిగా కొనసాగించడంతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల హక్కులు, భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ, టీఆర్ఎస్వీ ఎల్లప్పుడూ అండగా ఉంటాయని, వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్.కె అప్రోచ్. ఆరేల్లి వినయ్. సదుల శేఖర్. కల్యాడపు వినయ్, వాల్సా అక్షయ్, కంభోజి హర్షిత్, అన్నడి మింటు, సందవేని వివేక్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లపల్లి-మర్కోడులో అక్రమ మద్యం దందా

-అనుమతుల్లేని దుకాణం నిర్వహణపై విచారణ జరపాలి

-ఎక్సైజ్ అధికారుల తీరుపై తుడుం దెబ్బ మండిపాటు

ఆళ్లపల్లి, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆళ్లపల్లి మండలంలోని మర్కోడు గ్రామంలో అనుమతులు లేకుండా మద్యం దుకాణం నిర్వహిస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మండలంలో అధికారికంగా ఒకే లైసెన్సుడ్ వైన్ షాప్ ఉండగా, మర్కోడు గ్రామంలో మరో దుకాణం ఎలా కొనసాగుతోందని తుడుం దెబ్బ నాయకులు ఎక్సైజ్ అధికారులను ప్రశ్నిస్తున్నారు. తుడుం దెబ్బ ఆళ్లపల్లి మండల అధ్యక్షుడు కొమరం రామారావు, ప్రధాన కార్యదర్శి గోగ్గల గాదెరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలెబోయిన వెంకటనారాయణ ఆధ్వర్యంలో ఈ వ్యవహారంపై ఆరా తీయగా, సంబంధిత నిర్వాహకులు ఆళ్లపల్లి వైన్ షాప్ వారిని లేదా ఎక్సైజ్ అధికారులను అడగాలని సమాధానం ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. అనుమతులు లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై ఎక్సైజ్ శాఖ ఎందుకు స్పందించడం లేదని వారు ప్రశ్నించారు. సంబంధిత అధికారులు ఇప్పటివరకు తనిఖీలు నిర్వహించారా? నిర్వహిస్తే ఎలాంటి చర్యలు తీసుకున్నారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

అధికారుల తీరుపై అనుమానాలు!

మర్కోడు గ్రామంలో మద్యం దుకాణం నిర్వహణకు సంబంధించి లైసెన్స్ ఉందా? ఉంటే ఎవరు జారీ చేశారు? దుకాణం వెనుక ఉన్న అసలు నిర్వాహకులు ఎవరు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని తుడుం దెబ్బ నాయకులు కోరారు. మామూళ్ల వ్యవహారంపై కూడా ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

ఆదివాసీ గ్రామాల్లో అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలి

ఆదివాసీ గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు కొనసాగితే యువత భవిష్యత్తుతో పాటు పేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులపై ప్రభావం పడుతుందని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రయోజనాలను కాపాడాల్సిన ఎక్సైజ్ శాఖ అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

తుడుం దెబ్బ డిమాండ్లు

మర్కోడు గ్రామంలోని మద్యం దుకాణం లైసెన్స్, అనుమతుల వివరాలను బహిర్గతం చేయాలని, అనుమతులు లేవని తేలితే దుకాణాన్ని మూసివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యాపారం వెనుక ఉన్న నిర్వాహకులను



గుర్తించి విచారించాలని, సంబంధిత ఎక్సైజ్ అధికారుల విధుల నిర్వహణపై ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని కోరారు. అలాగే ఆళ్లపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రత్యేక తనిఖీలు చేపట్టి అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేశారు.

చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తప్పదు

మర్కోడు గ్రామంలోని మద్యం దుకాణంపై తక్షణమే విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోకపోతే ఉన్నతాధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేస్తామని కొమరం రామారావు హెచ్చరించారు. అవసరమైతే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని స్పష్టం చేశారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్
ఆదివారం
నవంబర్ 15 2026
కరీంనగర్

పేదల ఆత్మగౌరవమే ప్రభుత్వ ధ్యేయం - మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





ఖమ్మం జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన మంత్రి చేయూత పింఛనులతో పేదల జీవితాలకు ఆత్మగౌరవం కలుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వస్తున్న అనేక దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 40 నుండి 44 లక్షల మందికి పెన్షన్లు అందుతుండగా, నేడు కొత్తగా మరో 4.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా మొత్తం లబ్ధిదారుల సంఖ్య 45 లక్షలకు చేరిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ. 200 నుండి రూ. 500 మాత్రమే పెన్షన్ ఇస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బాధితులకు నెలకు రూ. 2,016, దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోందని అన్నారు. కౌంటర్ల వద్ద ఎటువంటి తొక్కిసలాట లేకుండా అధికారుల పర్యవేక్షణలో మంజూరు పత్రాలు తీసుకోవాలని, వచ్చే నెల 1వ తారీఖు నుండి పెన్షన్ డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. ఇటీవల మంజూరైన 3,500 ఇళ్లలో, కలెక్టర్, కమిషనర్ల విచారణ ద్వారా గుడిసెల్లో నివసించే నిరుపేదలందరికీ ఇళ్లు కేటాయించామని, మిగిలిన అర్హుల కోసం త్వరలోనే నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయని మంత్రి అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత బియ్యం, చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగర్, గోదావరి ప్రాజెక్టులకు నీరు రాక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ గోదావరి నీటిని తరలించి సాగర్ ఆయకట్టు కింద 2.5 లక్షల ఎకరాల పంటను కాపాడుకోగలిగామని మంత్రి అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, తుఫాను వల్ల కొత్తగూడెం జిల్లా, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు, చెరువులు, రహదారుల నష్టాన్ని అంచనా వేసి పూర్తి స్థాయిలో పునరుద్ధరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుత నీటి ఎద్దడి దృష్ట్యా ఖమ్మం పట్టణ ప్రజలు మంచి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పట్టణంలో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి, నూతన మార్కెట్, వెలుగుమట్లలో పేదల ఇళ్లు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ వంటి భారీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వెడల్పు చేసిన రోడ్లు, ఇల్లెందు రోడ్డు వంటి ప్రధాన రహదారులపై నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమణలకు గురికాకుండా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కస్బా బజార్, చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు తరహాలో మిగిలిన రహదారుల వెడల్పుకు ప్రజలను ఒప్పించి సహకరించాలని, తద్వారా వ్యాపారస్తులకు, ప్రజానీకానికి మేలు జరుగుతుందని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి వారి ఆశీర్వాదం తీసుకోవాలని, డ్రైనేజీల నిర్మాణం, కాలనీల పరిశుభ్రతపై దృష్టి సారించి ఖమ్మం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు సుమారు లక్షా 70 వేల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత మూడు నాలుగు సంవత్సరాల తర్వాత ఇంత పెద్ద ఎత్తున కొత్త పెన్షన్లను మంజూరు చేయడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 25 వేల మంది పెన్షన్ పొందుతుండగా, తాజాగా మరో 3 వేల 244 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి అర్హత పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, డిఆర్డివో కె. శ్రీరామ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

-మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి
-సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో నెహ్రూ పార్క్ లో నిర్వహించిన,
-భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి.

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:

సిరిసిల్ల పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ...

భారతదేశ తొలి ప్రధానిగా విశేష సేవలు అందించిన పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 137 వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. నెహ్రూ చిన్నపిల్లలంటే ఎంతో ప్రేమ ఇష్టం ఉండేది పిల్లలు కూడా వారిని ఎంతో ప్రేమగా చాచా అని పిలిచేవారని గుర్తు చేస్తూ చాచా నెహ్రూ జయంతి



సందర్భంగా దేశవ్యాప్తంగా బాలల దినోత్సవం కూడా నిర్వహించుకుంటున్నామని అన్నారు.నేటి బాలలే రేపటి భావి భారత ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని వారే రేపటి తరానికి భవిష్యత్తు అని అన్నారు.ప్రతి బాలబాలికకు నాణ్యమైన విద్య, ఆరోగ్యం, రక్షణ , మంచి స్వేచ్ఛపూరిత వాతావరణం కల్పించడం ప్రభుత్వల బాధ్యత ప్రజలందరూ ఇందుకు సహకరిస్తూ పిల్లలకు రక్షణగా నిలుస్తూ వారి హక్కులను పరిరక్షణకు కృషి చెయ్యాలని అన్నారు.పిల్లల్లో చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, దేశభక్తి, కుటుంబ విలువలను, సేవాభావంను పెంపొందించాలని అన్నారు. భయంతో వారిని అనవసరంగా నిరుత్సాహ పరుస్తూ సోమరులుగా తయారు చేయకుండ ఆన్లైన్ గేమ్స్ వంటి వాటికి పిల్లలు అలవాటు పడకుండ చూస్తూ వారిని క్రీడల పట్ల వారి అభిరుచి వరకు ఇతర మంచి కళ ల పట్ల ప్రోత్సహించాలని ఈ సందర్భంగా అన్నారు...ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు వేముల రాములు, దార్నం అరుణ లక్ష్మీనారాయణ, ఎర్రం వెంకట్రాజ్యం , దొంతునేని కళ్యాణి అశోక్ రావు , కూర భాగ్యలక్ష్మి దేవరాజ్ , ఎలుక వెంకటేశం ,అడిచెర్ల రూప సాయి కృష్ణ , బత్తుల రమేష్ , రిక్కమల్లె రజిత సంపత్ , అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ పాటి కుమార్ రాజు, మాజీ కౌన్సిలర్ రిక్కమల్లె సంపత్ మొదలగు పుర ప్రముఖులు ప్రజలు పాల్గొని నెహ్రూ పూలమాలతో ఘన నివాళులర్పించారు..

బాలల గ్రామసభ లో గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధానికి ఏకగ్రీవ తీర్మానం

ఓదెల/సెప్టెంబర్ 14 (తెలంగాణ పత్రిక)

ఓదెల: ఓదెల గ్రామపంచాయతీ ఆవరణములో సర్పంచ్ కనికి రెడ్డి అధ్యక్షతతో బాలల గ్రామసభ నిర్వహించారు గ్రామ అభివృద్ధి గ్రామ యువకుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని గ్రామంలో బెల్ట్ షాపులు నిషేధించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం బాలల సభ కార్యక్రమంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు! సందర్భంగా సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మాట్లాడుతూ భారతదేశ మొదటి ప్రధాని చాచా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా మొదటి సారిగా ప్రజా ప్రభుత్వం బాలల గ్రామ సభను నిర్వహించడం ఈ గ్రామసభలో పిల్లల హక్కులు మరియు పిల్లలు చెడు అలవాట్లు లేకుండా చూడడం ప్రతి తల్లిదండ్రులు గురువుల బాధ్యత అని అన్నారు.అలాగే గ్రామ ప్రజలు యువత నుంచి వచ్చిన విజ్ఞప్తుల మేరకు గ్రామం లో బెల్టు షాపుల నిషేధంకు ఆమోదం తెలపడం జరిగిందని దీనికి గ్రామ ప్రజలంతా కట్టుబడి ఉండాలని పేర్కొన్నారు అనంతరం నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించి చిత్రపటానికి పూల మాల వేసి స్వీట్లు బిస్కట్లు పంచి గ్రామ పంచాయతీ ఆవరణలో పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ డాక్టర్ సతీష్ కనికిరెడ్డి కార్యదర్శి వెంకట లక్ష్మణ్ ఉపసర్పంచ్ గోపతి శ్రీలత వార్డ్ సభ్యులు రాపెల్లి రాజయ్య, కొండ్ర లక్ష్మణ్, రాచర్ల అశోక్ మరియు



చింతం స్వామి అంగన్వాడీ లు ప్రజలు పాల్గొన్నారు.

నవంబర్ 29న కరీంనగర్ జిల్లా అలుగునూరులో దీక్షా దివస్

-హాజరుకానున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



జగిత్యాల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న అప్పటి టీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) అలుగునూరులో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 29న దీక్షా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన పార్టీ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కేసీఆర్ చేపట్టిన చారిత్రాత్మక దీక్షను స్మరించుకోనున్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం కలిగిన అలుగునూరు దీక్షా దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. కేటీఆర్ ను కలిసిన వారిలో టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. జీవన్ రెడ్డి మాజీ జెడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం సామాజిక బాధ్యత అని ప్రముఖ సంఘసేవకులు, కౌన్సిలర్ పాపి శెట్టి రామన్న



కల్వకుర్తి నవంబర్ 14 తెలంగాణ పత్రిక

ఆమనగల్లు మండల పరిధిలోని పోలేపల్లి గ్రామానికి చెందిన గంగాపురం సంజీవ, ఆమనగల్లు మున్సిపాలిటీకి చెందిన కొట్ర ఆనంద్ శనివారం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన కుటుంబాలను పరామర్శించారు. మృతుల పార్థివ దేహాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి దుఃఖంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా రామన్నమాట్లాడుతూ మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట రామన్న మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, పూసల భాస్కర్ తదితరులు ఉన్నారు.

కొండగట్టులో చందనోత్సవం సందర్భంగా ఆర్జిత సేవలు వాహన పూజలు వి.ఐ.పి. దర్శనాలు నిలిపివేత



జగిత్యాల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

సమస్త భక్తులకు తెలియజేయునది ఏమనగా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానము నందు శ్రీ స్వామి వారి చందనోత్సవం మహాసంప్రోక్షణ కార్యక్రమాల సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తేదీ 15-11-2026 నుండి 20-11-2026 వరకు దేవస్థానంలో నిర్వహించబడే అన్ని ఆర్జిత సేవలు వాహన పూజలను తాత్కాలికంగా నిలిపివేయడం జరుగుతుందని ఈఓ అంజనా రెడ్డి తెలిపారు. చందనోత్సవం సందర్భంగా శ్రీ స్వామి వారి మూలవిరాట్టు దర్శనాలు భక్తులకు అందుబాటులో ఉండవు. భక్తుల దర్శనార్థం బాలాలయం ఏర్పాటు చేసి అక్కడ దర్శన సౌకర్యం కల్పించబడుతుంది. వి.ఐ.పి. దర్శనాలు కూడ తాత్కాలికంగా నిలిపివేయబడతాయని సిఫారసు లేఖలు కూడ పరిగణలోకి తీసుకొనబడవని తెలిపారు. తిరిగి తేదీ 21-11-2026 నుండి అన్ని ఆర్జిత సేవలు వాహన పూజలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థాన అధికారులకు సహకరించగలరని ఈఓ తెలిపారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బలం

ఉత్తమ విద్య సేవలకు గాను... ఉత్తమ అవార్డు

ముధోల్:14నవంబర్(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) నిర్మల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఆర్.కె. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన గురుశ్రేష్ఠ అవార్డు ప్రదానోత్సవంలో బాసర నాగభూషణ విద్యాలయానికి చెందిన ఉపాధ్యాయులు శరత్ గైక్వాడ్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. విద్యారంగంలో ఆయన అందిస్తున్న సేవలు, విద్యార్థుల విద్యాభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి నిర్వాహకులు ఈ పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా శరత్ గైక్వాడ్ మాట్లాడుతూ.. తన విద్యా సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేసిన ట్రస్మా ప్రతినిధులకు, తనను ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యానికి, ప్రిన్సిపల్ జారికోటే బాబురావు, తోటి ఉపాధ్యాయులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని,



భవిష్యత్తులో విద్యార్థుల అభ్యున్నతికి మరింత అంకితభావంతో కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా

-ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

-ఈ నెల 19న గ్రామాలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక నమోదు శిబిరాలు

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేయనున్న ప్రతిష్ఠాత్మక 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం'ను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా కోరారు. కుటుంబానికి జీవనాధారమైన ప్రధాన సంపాదనపరుడు అనుకోని పరిస్థితుల్లో మరణిస్తే, ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెడుతోందని శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద కుటుంబంలోని ప్రధాన సంపాదనపరుడికి బీమా రక్షణ కల్పిస్తామని, 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు అర్హులని పేర్కొన్నారు. వయస్సు నిర్ధారణకు ఆధార్ కార్డులో నమోదైన పుట్టిన తేదీని ప్రామాణికంగా తీసుకుంటామని



స్పష్టం చేశారు. భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ నెల 19న జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ వార్డుల స్థాయిలో ప్రత్యేక నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అర్హులైన కుటుంబాలను గుర్తించి, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ నంబర్లు, బీమా పొందే ప్రధాన సభ్యుడి వివరాలు, నామినీ వివరాలతో దరఖాస్తులను సేకరించనున్నట్లు తెలిపారు. నామినీ మైనర్ అయితే వారి సంరక్షకుడి వివరాలను కూడా నమోదు చేయాలని సూచించారు. నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఆధార్, నామినీ తదితర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. సేకరించిన దరఖాస్తులను డిజిటల్ విధానంలో నమోదు చేసి, స్కాన్ కాపీలను సంబంధిత బీమా సంస్థకు పంపించడంతో పాటు, అసలు దరఖాస్తులను జిల్లా స్థాయిలో భద్రపరచనున్నట్లు తెలిపారు. బీమా పొందిన వ్యక్తి మరణించిన సందర్భంలో గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి ద్వారా వివరాలు నమోదు చేసి, సంబంధిత అధికారుల పరిశీలన, జిల్లా స్థాయి ఆమోదం అనంతరం బీమా సంస్థకు ప్రతిపాదనలు పంపిస్తారని వివరించారు. అర్హత నిర్ధారణ పూర్తయిన తర్వాత రూ.5 లక్షల బీమా పరిహారాన్ని నామినీ బ్యాంకు ఖాతాలో నేరుగా జమ చేసేలా చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ బీమా భద్రతపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అర్హులైన ఒక్క కుటుంబం నమోదు కాకుండా మిగిలిపోకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కావున అర్హులైన కుటుంబాలు ఈ నెల 19న నిర్వహించే ప్రత్యేక నమోదు శిబిరాలకు అవసరమైన వివరాలతో హాజరై, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

భారత్ సమ్మిట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీరెడ్డి

పాలకుర్తి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):



ప్రతిష్ఠాత్మక భారత్ సమ్మిట్-ఫోర్జింగ్ ఎ న్యూ వరల్డ్ రెండో రోజు కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ వైస్ ప్రెసిడ ంట్, వీటా వ్యవస్థాపకురాలు, అధ్యక్షు రాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమ్మిట్‌లో భాగంగా నిర్వహించిన వివి ధ సమావేశాలు, ప్యానెల్ చర్చల్లో పాల్గొ ని ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న పరిణామా లు, సామాజిక అభివృద్ధి, మహిళా సాధికారత, అంతర్జాతీయ సహకా రం, భవిష్యత్తు ప్రపంచ నిర్మాణా నికి సంబంధించిన అంశాలపై జరిగిన చర్చల్లో భాగస్వాముల య్యారు. ఈ కార్యక్రమంలో పలువురు జాతీయ, అం తర్జాతీయ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రతిని ధులు పాల్గొన్నారు.

బాలల సమస్యపై వెంటనే స్పందించిన గ్రామ సర్పంచ్ గజ్జల జీవన్

-బూర్గుల్ గ్రామంలో పాఠశాల ఆవరణలో గడ్డి తొలగింపునకు చర్యలు



నిజాంసాగర్ (తెలంగాణ పత్రిక) నవంబర్ 14



మహమ్మద్ నగర్ మండలం బూర్గు ల్ గ్రామంలో బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన గ్రామస భలో విద్యార్థులు తమ పాఠశాలలో నెలకొన్న సమస్యను గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల ఆవరణలో గడ్డి ఎక్కువగా పెరగడంతో ఆటలు ఆడుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నా యని విద్యార్థులు తెలిపారు. విద్యార్థుల సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ గజ్జల జీవన్, గ్రామపంచాయతీ పాలకవర్గం వెంటనే స్పందించారు. పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డిని తొలగించేందుకు చర్యలు చేపట్టి గడ్డి మందు పిచికారీ చేయించారు. విద్యార్థుల సమస్యలను గ్రామసభలో నేరుగా తెలుసుకొని తక్షణమే పరిష్కరించేం దుకు చర్యలు తీసుకోవడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్య

-శోకసంద్రంలో సుందరయ్య కాలనీ

వెంకటాపురం. (నూగురు) నవంబర్ 14 : తెలంగాణ పత్రిక ::



ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని సుందరయ్య కాలనీ గ్రామని కి చెందిన ఆటో డ్రైవర్ బట్ట నాగేంద్రబాబు (28) శుక్రవారం అర్ధరాత్రి ఇంటి వద్ద ఉన్న పాకలో ఉరి వేసుకుని మృతి చెందాడు. బట్ట నాగేంద్రబాబు గత పది సంవత్సరాల నుండి ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు నాగేంద్ర బాబుకు భార్య ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వెంకటా పురం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వెంకటా పురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది సుందరయ్య కాలనీ లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కల్లూరి రేణుక రాజును 36వ వార్డ్ కౌన్సిలర్ పరామర్శించిన చల్మెడ

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:



సిరిసిల్ల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ 36వ వార్డ్ కౌన్సిలర్ కల్లూరి రేణుక రాజు తల్లి కల్లూరి వెంకవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు. పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. సీనియర్ నాయకులు ఏనుగు తిరుపతి రెడ్డి, రామతీర్థపు రాజు, నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, వాసాల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు ప్రేమ్ చారి తదితరులు ఉన్నారు.

ఘనంగా నూతన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

శనివారం నిర్మల్ పట్టణంలోని ఎఫ్ఎసిఎస్ ఫంక్షన్ హాలులో లబ్ధిదారులకు మంజూరైన నూతన చేయూత పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ అప్పాల కావ్య, వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి లు పలువురు లబ్ధిదారులకు నూతన పింఛను మంజూరు పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, నూతన పింఛన్ల ద్వారా పేదలకు ఎంతో మేలు కలుగుతుందని అన్నారు. ఆర్థికంగా స్వాంతన చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, కౌన్సిలర్ లు, లబ్ధిదారులు, ఇతర అధికారులు, లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



పేదల జీవితాల్లో కొత్త వెలుగులు



-పేదలు, మహిళలు, చేనేత, గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యత...

-మంజూరు పత్రాల పంపిణీ..

-19న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ...

-నిరుపేదలకు అండగా రేవంతన్న సర్కార్...

పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 768 మందితో పాటు మండలానికి చెందిన 1114 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుపంపిణి చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.నియోజకవర్గానికి 5,124 నూతన పింఛన్లు మంజూరు కాగా 19న ఇందిరా గాంధీ జయంతిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ అవుతాయని పేర్కొన్నారు. పెద్దపల్లి మున్సిపల్ కి చెందిన 768 నూతన పెన్షన్ లబ్ధిదారులకు, పెద్దపల్లి మండలానికి చెందిన 1114 మంది అర్హులైన లబ్ధిదారులకు నూతన పింఛన్ మంజూరు పత్రాలను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత,



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత, గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 11 వేల పైచిలుకు పింఛన్లు రాగా, అందులో 48 శాతం 5,124 ఒక్క పెద్దపల్లి నియోజకవర్గానికే దక్కడం విశేష మన్నారు. అర్హత ఉండి కేవలం 2 నుండి 3 శాతం మందికి చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని, అటువంటి వారు ఆందోళన చెందవద్దని కోరారు. లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పిస్తానన్నారు. పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు ఏప్రిల్ నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 34 నెలల వ్యవధిలో అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు. నియోజకవర్గానికి మొదటి విడతలో మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లలో దాదాపు 2700 మంది పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ, తహసీల్దార్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మార్కెట్ చైర్మన్ ,మున్సిపల్ కమిషనర్, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు మరియు పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్ల మురిసింది... ముంబైలో పద్మశాలి కీర్తి పతాక ఎగిరింది వాసాల శ్రీహరి అద్భుత ప్రస్థానం





తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణ నేల తపనకు, సిరిసిల్ల మగ్గాల లయకు, శ్రమజీవుల స్వేదానికి నిలువెత్తు రూపం. అలాంటి సిరిసిల్ల ప్రాంతం నుంచి రెక్కల కష్టాన్ని, మేధాశక్తిని నమ్ముకుని ఎదిగిన ఎందరో మహానుభావులు దేశ విదేశాల్లో తమ సత్తా చాటుతున్నారు. వారిలో అగ్రగామిగా, తెలుగు జాతికీ, ముఖ్యంగా పద్మశాలి సమాజానికి తలమానికంగా నిలిచిన అరుదైన వ్యక్తిత్వం శ్రీ వాసాల శ్రీహరి గారిది. నేడు ముంబై మహానగరంలో చారిత్రాత్మక 'ఆంధ్ర మహాసభ' అత్యున్నత బాధ్యతల్లో భాగస్వామ్యులవుతూ, పరాయి గడ్డపై మన తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తున్న ఆయన ప్రయాణం ప్రతి ఒక్కరినీ మైమరిపిస్తుంది.

శ్రమను నమ్ముకున్న నేల నుంచి శిఖరాల వైపు...

సిరిసిల్ల అనగానే మనకు నేతన్నల అడుగుల చప్పుడు, దారపు పోగుల మధ్య సాగే వారి జీవన పోరాటం గుర్తుకువస్తాయి. అలాంటి నేలలో పుట్టి పెరిగిన శ్రీహరి గారు, చిన్ననాటి నుంచి కష్టపడే తత్వాన్ని, పట్టుదలను ఒంటబట్టించుకున్నారు. అవకాశాలు వెతుక్కుంటూ వెళ్లిన చోట ఏమాత్రం నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా, తన అంకితభావంతో ముంబై లాంటి మహానగరంలోనూ తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని, గుర్పించుకునే స్థాయికి ఎదిగారు. వ్యాపార, సామాజిక రంగాల్లో రాణిస్తూనే, తాను నడిచి వచ్చిన దారిని, తన మూలాలను ఎన్నడూ మరువని గొప్ప గుణం ఆయనది. సిరిసిల్ల బిడ్డగా ముంబై గడ్డపై ఆయన సాధించిన విజయాలు కేవలం వ్యక్తిగతం కాదు, అది యావత్ తెలంగాణ సమాజం గర్వించదగ్గ సందర్భం.

ముంబైలో తెలుగువారికి కొండంత భరోసా

దేశ ఆర్థిక రాజధాని ముంబైలో బతుకుదెరువు కోసం వెళ్లే లక్షలాది మంది తెలుగువారికి 'ముంబై ఆంధ్ర మహాసభ' ఒక ఆలంబన. 1928లో స్థాపించబడిన ఈ ప్రతిష్టాత్మక సంస్థ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ సాధించిన అగ్రశ్రేణి నాయకుల్లో ఒకరిగా శ్రీ వాసాల శ్రీహరి గారు విజయం సాధించడం ఆయనపై తెలుగు ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనం. పదవి రాగానే సంతృప్తి చెందకుండా, ఆ పదవినే ప్రజా సేవకు సోపానంగా మార్చుకున్నారు ఆయన. ముంబై నలుమూలల విస్తరించి ఉన్న తెలుగువారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, వారికి అండగా నిలుస్తున్నారు.

సాంస్కృతిక, సామాజిక వికాసంలో కీలక పాత్ర

ఒక సంస్థకు నాయకత్వం వహించడం అంటే కేవలం పరిపాలన మాత్రమే కాదు, ఆ సమాజపు ఆత్మను కాపాడటం. ముంబై లాంటి కాస్మోపాలిటన్ నగరంలో మన తెలుగు భాష, కళలు, సాహిత్యం, సంప్రదాయాలు మరుగున పడిపోకుండా కాపాడటంలో శ్రీహరి గారి కృషి అమోఘం. ఉగాది, సంక్రాంతి వంటి పండుగల వేళ తెలుగువారిని ఒకే వేదికపైకి తీసుకురావడం, యువతకు క్రీడల్లో ప్రోత్సాహం అందించడం, పేద విద్యార్థులకు విద్యా సాయం, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ వంటి అనేక సేవా కార్యక్రమాల్లో ఆయన ముందుండి నడిపిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల నుంచి ఉపాధి కోసం వలస వచ్చిన కార్మికులు, ఉద్యోగులకు ఏ ఆపద వచ్చినా 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చే ఆపద్బాంధవుడిగా ముంబై వాసుల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు.

పద్మశాలి సమాజానికి దిక్సూచి... యువతకు ఆదర్శం

పద్మశాలి సామాజిక వర్గం కష్టాన్ని నమ్ముకుని బతికే వర్గం. సమాజంలో అందరి అభ్యున్నతి కోసం పరితపించే మనస్తత్వం ఈ నేల ప్రత్యేకత. ఈ సామాజిక వర్గంలో పుట్టి, మహానగరంలో అత్యున్నత స్థానానికి ఎదిగిన శ్రీహరి గారు నేడు ఎందరో యువకులకు రోల్ మోడల్‌గా నిలిచారు. పద్మశాలి సమాజానికి ఆయన తెచ్చిన గౌరవం, కీర్తి వెలకట్టలేనివి. కేవలం ఒక వర్గానికే పరిమితం కాకుండా, సర్వజన సమ్మేళనంగా కులమతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని పోయే ఆయన నాయకత్వ లక్షణాలు, నిరాడంబరత అందరినీ కట్టిపడేస్తాయి.

కష్టసుఖాల్లో తోడుండే ఆత్మీయ బంధం

ఒక నాయకుడి గొప్పతనం ఆయన చుట్టూ ఉన్న వారిని బట్టి తెలుస్తుంది. శ్రీహరి గారికి ఏ స్థాయికి ఎదిగినా గర్వం లేని మనస్తత్వం, అందరినీ ఆప్యాయంగా పలకరించే గుణం ఉన్నాయి. అందుకే సామాన్యుల నుంచి ప్రముఖుల వరకు ప్రతి ఒక్కరూ ఆయనను తమ ఇంటి మనిషిగా భావిస్తారు. కష్టాల్లో ఉన్నవారికి ఆర్థికంగా, నైతికంగా అండగా నిలబడుతూ, తన సంపాదనలో కొంత భాగాన్ని సమాజ హితం కోసం ఖర్చు చేయడం ఆయనలోని మానవతావాదానికి నిదర్శనం.

సేవయే మార్గం... నిరంతర స్ఫూర్తి "పదవి అనేది బాధ్యతకు ప్రతీక... సేవ అనేది వ్యక్తిత్వానికి చిరునామా..." అనే సూక్తికి శ్రీహరి గారి జీవితం సరిగ్గా సరిపోతుంది. రా పెళ్లి సతీష్ (ముంబై సాకినాక) లాంటి ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు ఎల్లప్పుడూ ఆయన వెన్నంటి ఉండి ఈ సేవా ప్రస్థానాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారంటే, ఆయన సంపాదించుకున్న నిజమైన ఆస్తులు ధనం కాదు, మనుషుల ప్రేమాభిమానాలే అని స్పష్టమవుతుంది. 'తెలంగాణ పత్రిక' ప్రత్యేక అభినందనలు తెలంగాణ గడ్డపై పుట్టి, సిరిసిల్ల కీర్తిని ముంబై మహానగరంలో సగర్వంగా ఎగురవేస్తున్న శ్రీ వాసాల శ్రీహరి గారి అద్భుత ప్రస్థానానికి 'తెలంగాణ పత్రిక' యాజమాన్యం మరియు సంపాదక బృందం తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. మన నేల బిడ్డలు పరాయి ప్రాంతాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ, తమ మూలాలను మరువకుండా సమాజ సేవలో తరించడం తెలంగాణకే గర్వకారణం. శ్రీ వాసాల శ్రీహరి గారి సేవా ప్రస్థానం మరింత విస్తరించాలని, ఆయన మరిన్ని ఉన్నత పదవులను అధిరోహిస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ఇనుమడింపజేయాలని 'తెలంగాణ పత్రిక' మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తోంది." ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ, మరిన్ని సేవా కార్యక్రమాలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని కోరుకుందాం!

ఉన్నత లక్ష్యాలకు చదువే పునాది

తెలంగాణ పత్రిక నవంబర్ 14,సూర్యాపేట :

ఉన్నత లక్ష్యాలకు చదువే పునాదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. విద్య ద్వారానే వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల సందర్భంగా భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామా రావుతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు అన్ని వయసుల వారికి విజ్ఞానాన్ని అందించే కేంద్రాలని అన్నారు. పుస్తక పఠనం ద్వారా అనేక కొత్త విషయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంలో చైతన్యం తీసుకురావచ్చని తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలన్నా, జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నా విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. గతంలో విద్యార్థులు, యువత గ్రంథాల యాలకు వచ్చి ఆసక్తి ఉన్న పుస్తకాలను చదివేవారని, ప్రస్తుతం మొబైల్ ఫోన్ల వినియోగం పెరగడంతో పుస్తక పఠనంపై ఆసక్తి తగ్గుతోందని అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి పుస్తక పఠనాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ హరిసింగ్, గ్రంథాలయ కార్యదర్శి రామచంద్ర నాయక్, రంగారావు, గ్రంథాలయ సిబ్బంది నిర్మల, సృజన, భవాని, లక్ష్మమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సొంతింటి కల
రూ.220 కోట్లతో 2 వేల ఇళ్ల నిర్మాణం

తెలంగాణ పత్రిక, (నవంబర్ 14) హైదరాబాద్ :

హైదరాబాద్‌లో ఆటోరిక్షా కార్మికులకు సొంతింటి కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆటో డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా 'ఆటో నగర్ కాలనీ' పేరుతో అందుబాటు ధరల్లో ఇళ్ల నిర్మాణానికి అనుమతి ఇచ్చింది. ఈ పథకం కింద మొత్తం రూ.220 కోట్ల వ్యయంతో 2 వేల ఇళ్లను నిర్మించను న్నారు.తెలంగాణ హౌసింగ్ బోర్డు ప్రతిపాదనలను పరిశీలించిన ప్రభుత్వం ఈ మేరకు నవంబర్ 13న ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ఆటోరిక్షా కార్మికులను దృష్టిలో పెట్టుకుని ఈ పథకాన్ని రూపొందించారు. ఇందిరమ్మ ఇండ్లు-టవర్స్ పథకానికి అనుగుణంగా ఇళ్ల నిర్మాణం, లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నారు.నగరంలోని నాలుగు ప్రాంతాల్లో ఈ ఇళ్లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. బండ్లగూడలోని ఎల్ఐసీ కాలనీ, గణదమ్‌గూడ, పేట్‌బషీరాబాద్, జల్‌పల్లి/లక్ష్మీగూడ ప్రాంతాల్లో ఒక్కో చోట 500 ఇళ్ల చొప్పున మొత్తం 2 వేల ఇళ్లను నిర్మించనున్నారు. లబ్ధిదారుల అర్హతలు, ఆర్థిక సహాయం, రిజర్వేషన్లు, ఎంపిక, కేటాయింపు విధానాలు ఇందిరమ్మ ఇండ్లు-టవర్స్ పథకానికి అనుగుణంగా ఉంటాం యి. అయితే ఈ పథకంలో ప్రత్యేకంగా ఆటోరిక్షా కార్మికులకే ప్రాధాన్యత ఇవ్వనున్నారు. ఇదిలా ఉండగా, కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో, మున్సిపల్ కార్పొరేషన్లలో ఎల్ఐజీ, ఎంఐజీ వర్గాల కోసం లక్ష సరసమైన ధరల ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే సూత్రప్రాయ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టుగా 12 వేల ఇళ్ల నిర్మాణానికి కూడా అనుమతి ఇచ్చింది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోంది.

ఇందిరమ్మ ఇంట్లో గంజాయి దందా.. 24 మంది కస్టమర్ల జాబితా స్వాధీనం

తెలంగాణ పత్రిక , (నవంబర్ 14) హైదరాబాద్ :

పేదలకు ఇళ్లను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గంజాయి విక్రయాలకు అడ్డాగా మారిన ఘటన బహదూర్‌పల్లిలో వెలుగు చూసింది. తెలంగాణ ఈగల్ ఫోర్స్ నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో ఈ అక్రమ వ్యవహారం బయట పడింది. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకోగా, నాలుగు గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.దుండిగల్ పరిధి లోని ఇందిరమ్మ కాలనీ బ్లాక్ నంబర్ 27లో గురువారం అర్ధరాత్రి ఈగల్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ గంజాయి వినియోగం, విక్రయాలు జరుగుతున్నట్లు గుర్తిం చారు. ఈ దాడుల్లో ఠాకూర్ కిషన్ సింగ్ (25), మణిరాజ్ (32), ప్రదీప్ (21), కార్తీక్ (25), రాజ్‌పుత్ పవన్‌కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కిషన్ సింగ్ క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు నిందితులకు యూరిన్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించగా, పవన్‌కుమార్ మినహా మిగిలిన నలుగురికి పరీక్షల్లో పాజిటివ్‌గా తేలింది. విచారణలో కిషన్ సింగ్ కీలక విషయాలు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అతడి కుటుంబానికి చెందిన ఖాళీ ఇందిరమ్మ ఇంటిని



గంజాయి విక్రయాలు, వినియోగానికి ఉపయో గిస్తు న్నట్లు గుర్తించారు. అరవింద్ అనే వ్యక్తి నుంచి గంజాయి కొనుగోలు చేసి నాలుగు గ్రాముల ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తున్నట్లు విచా రణలో వెల్లడైంది. స్నేహితులకు ఒక్కో ప్యాకెట్‌ను రూ. 400కు, ఇతర వినియోగదారులకు రూ. 500కు విక్రయిస్తున్నట్లు నిందితుడు తెలిపాడు. గత మూడేళు ్లగా గంజాయికి అలవాటు పడినట్లు కూడా వెల్లడ ించినట్లు సమాచారం. అరవింద్‌తో పాటు అజయ్, మహేశ్ అనే వ్యక్తుల పేర్లను సరఫరా దారులుగా పేర్కొన్నాడు. పోలీసులు నిందితుడి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేస్తున్నట్లు అనుమా నిస్తున్న 24 మంది పేర్లతో కూడిన జాబితాను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఐదుగురిపై దుండిగల్ పోలీసులు ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేశారు. ప్రధాన నిందితుడైన కిషన్ సింగ్‌పై గతంలోనూ ఇదే పోలీస్ స్టేషన్‌లో గంజాయి సంబంధిత కేసు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. గంజాయి సరఫరా చేస్తున్నట్లు అనుమానిస్తున్న వ్యక్తుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. స్వాధీ, నం చేసుకున్న జాబితాలోని వ్యక్తుల పాత్రపైనా దర్యాప్తు కొనసాగుతోంది.

ఫాక్స్ సాగర్ చెరువుకు మహర్దశ.. ఏడాదిలోగా మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి

తెలంగాణ పత్రిక, (నవంబర్ 14) హైదరాబాద్ :

హైదరాబాద్‌లోని చారిత్రక ఫాక్స్ సాగర్ చెరువు పునరుద్ధరణ పనులకు హెచ్‌వైడీఆర్‌ఏ శ్రీకారం చుట్టింది. జీడిమెట్లలో ఉన్న ఈ చెరువును పర్యావ రణపరంగా పునరుజ్జీవింపజేయడంతో పాటు పర్యాట కులు, స్థానిక ప్రజలకు ఆహ్లాదకరమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. ఏడాది లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఉన్న ఫాక్స్ సాగర్ చెరువు పునరుద్ధరణ పనులను హెచ్‌వైడీఆర్‌ఏ కమిషనర్ ఏవీ రంగనాథ్ శుక్రవారం ప్రారంభించారు. నిజాం పాలన కాలంలో 1897లో ఈ చెరువును నిర్మిం చారు. సికింద్రాబాద్ ప్రాంత ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించాలనే ఉద్దేశంతో అప్పట్లో దీనిని ఏర్పాటు చేసినట్లు చారిత్రక రికార్డులు చెబుతు న్నాయి. కాలక్రమేణా చెరువులోకి భారీగా మురుగు నీరు, పారిశ్రామిక రసాయన వ్యర్థాలు చేరడంతో నీటి నాణ్యత దెబ్బతింది. భారీగా పూడిక పేరుకుపో వడంతో భూగర్భ జలాలపై కూడా ప్రభావం పడింది. ఈ సమస్యలను పరిష్కరించేందుకు దాదాపు ఐదు మీటర్ల మేర పూడికను తొలగించాలని హెచ్‌వైడీఆర్‌ఏ ప్రణాళిక రూపొందించింది. ప్రస్తుతం చెరువు నీటి నిల్వ సామర్థ్యం 1,000 మిలియన్ లీటర్లుగా ఉండగా, పునరుద్ధరణ పనుల అనంతరం దానిని 4,000 మిలియన్ లీటర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. చెరువులోకి శుద్ధి చేయని మురుగు నీరు, పారిశ్రామిక వ్యర్థాలు చేరకుండా ప్రత్యేకంగా మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) ఏర్పాటు చేయనున్నారు. చెరువులోని నీటితో పాటు పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాల నాణ్యతను కూడా పనులకు ముందు, తర్వాత పరీక్షించనున్నారు. నీటి ప్రవాహం సక్రమంగా సాగేందుకు ఇన్‌లెట్స్, అవుట్‌లెట్స్‌ను అభివృద్ధి చేయనున్నారు. అదేవిధంగా చెరువు చుట్టూ రింగ్ రోడ్డు నిర్మించనున్నారు. గతంలో తాగునీటి సరఫరాకు ఉపయోగించిన పాత



రాతి పంప్‌హౌస్‌ను యూరప్ నిపుణుల సహకారంతో పునరుద్ధరించి దాని చారిత్రక ప్రాధాన్యతను కాపాడా లని అధికారులు భావిస్తున్నారు. ఫాక్స్ సాగర్‌ను మినీ ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేసి వచ్చే వర్షాకా లానికి ముందే ప్రధాన పనులు పూర్తి చేయాలని హెచ్‌వైడీఆర్‌ఏ లక్ష్యంగా పెట్టుకుంది.

హైకోర్టు న్యాయమూర్తికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా అధికారులు



(తెలంగాణ పత్రిక)14/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

జిల్లా కోర్టు సముదాయాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన హైకోర్టు జడ్జి.జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ పర్యటించారు. ఉదయం ఎర్రవల్లి మండలం పదో బెటాలియన్ అతిథి గృహం వద్ద న్యాయమూర్తికి జిల్లా అధికార యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి కళ్యాణ చక్రవర్తి, ఇతర అధికారులు మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అతిథి గృహం వద్ద కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం న్యాయమూర్తి గద్వాల మండలం, పూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మించనున్న జిల్లా కోర్టు సముదాయాల నూతన భవన నిర్మాణాల స్థలమును పరిశీలించారు. హైకోర్టు న్యాయమూర్తికి భవన నిర్మాణం పనుల గురించి అధికారులు వివరించారు. ఈ పర్యటనలో అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు, సీనియర్ సివిల్ జడ్జి నాగరాజు, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి లక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వెంకటేష్, జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ నిష్కా పాత్రుడు, ఆర్డీవో శ్రీనివాసరావు డిఎస్పి మొగిలయ్య, బెటాలియన్ డిప్యూటీ కమాండెంట్ ఆదినారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్ల వాహనాలపై జగిత్యాల ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు



జగిత్యాల, నవంబర్ 14 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మరియు సిబ్బందితో కలిసి జగిత్యాల పట్టణంలోని ప్రత్యేక తనిఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నంబర్ ప్లేట్లు లేకుండ తిరుగుతున్న వాహనాలు అలాగే మోటార్ వాహనాల చట్ట నిబంధనలకు విరుద్ధంగా నంబర్ ప్లేట్లు ఏర్పాటు చేసుకున్న వాహనాలను గుర్తించి మొత్తం 95 వాహనాలను అదుపులోకి తీసుకొని నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. అనంతరం వాహన యజమానులకు సరైన ప్రామాణిక నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ నిర్వహించారు. పోలీసుల సూచనల మేరకు వాహన యజమానులు స్వచ్ఛందంగా తమ వాహనాలకు ముందు వెనుక వైపులా నిబంధనలకు అనుగుణంగా కొత్త నంబర్ ప్లేట్లను ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ సీఐ పి. కరుణాకర్ మాట్లాడుతూ ప్రతి వాహనానికి తప్పనిసరిగా నిబంధనల ప్రకారం నిర్దేశించిన ప్రామాణిక నంబర్ ప్లేట్లు ఉండాలని నంబర్ ప్లేట్లు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ ప్రత్యేక తనిఖీ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మరియు ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అనాథ వృద్ధులకు అమ్మలా అండగా 'అమ్మ అనాథ ఆశ్రమం'!

-13 ఏళ్లుగా సొంత ఖర్చులతో ఆశ్రమ నిర్వహణ..
-వృద్ధులకు కన్నకొడుకుల్లా సేవలు
-మరణించినా కొడుకుల్లా అంత్యక్రియలు..
-వైద్యం అందిస్తూ మానవత్వానికి ప్రతిరూపంగా నిలుస్తున్న శ్రీనివాస్ దంపతులు

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:

కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన కొందరు పిల్లలు.. వృద్ధాప్యంలోకి వచ్చిన తల్లిదండ్రులను భారంగా భావిస్తూ దూరం చేసుకుంటున్న ఈ రోజుల్లో ఆ అనాథ వృద్ధులకు అమ్మలా అండగా నిలుస్తోంది ఓ ఆశ్రమం. వృద్ధాప్యంలో ఆదరించేవారు లేక, కనీసం పట్టించుకునే వారు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న వృద్ధులకు ఓ కుటుంబంలా మారింది. తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోని 'అమ్మ అనాథ ఆశ్రమం'. 13 ఏళ్లుగా సేవలు అందిస్తూ అందరికి ఆలోచింపజేస్తుంది.

13 ఏళ్లుగా సేవా ప్రయాణం

ఆశ్రమ నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ దంపతులు గత 13 సంవత్సరాలుగా సొంత ఖర్చులతో ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తూ అనాథ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నారు. వృద్ధాప్యంలో ఆదుకునే వారు లేక ఆశ్రమానికి చేరిన వారికి అన్నం పెట్టడమే కాకుండా, వారి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ



అవసరమైన మందులు, వైద్య సేవలు అందిస్తున్నారు.

కన్నకొడుకుల్లా సేవలు

కన్న తల్లిదండ్రులకు బుక్కెడు అన్నం పెట్టేందుకు కూడా వెనుకాడుతూ, వృద్ధాప్యంలో వారిని దూరం చేసుకుంటున్న కొందరు పిల్లల తీరుకు భిన్నంగా శ్రీనివాస్ దంపతులు ఆశ్రమంలోని వృద్ధులను తమ కుటుంబ సభ్యుల్లా చూసుకుంటున్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా ఉంటూ, వారి అవసరాలను తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు.

మరణించినా కొడుకుల బాధ్యతలు

ఆశ్రమంలో ఉంటూ వృద్ధులు ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియలను సైతం కన్నకొడుకుల బాధ్యతగా భావించి శ్రీనివాస్ దంపతులే దగ్గరుండి దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. బతికున్నప్పుడు ఆదరణ చూపడమే కాదు.. చివరి ప్రయాణంలోనూ ఒంటరిగా వదలకుండా మానవత్వాన్ని చాటుకుంటున్నారు.



మానవత్వమే నిజమైన సేవ

సొంత కుటుంబ సభ్యులే వృద్ధులను పట్టించుకోని పరిస్థితుల్లో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా 13 ఏళ్లుగా సొంత ఖర్చులతో ఆశ్రమాన్ని నడుపుతూ వృద్ధులకు సేవలు అందిస్తున్న గడ్డం తిరుమల శ్రీనివాస్ దంపతుల సేవలు అభినందనీయం. వృద్ధులను భారంగా కాకుండా బాధ్యతగా భావించాలని, ప్రతి ఒక్కరిలో మానవత్వం వెల్లివిరియాలని వారి సేవా ప్రయాణం సమాజానికి చాటిచెబుతోంది.కన్నవారు దూరం చేసినా.. అమ్మ అనాథ ఆశ్రమం అక్కున చేర్చుకుంటోంది. ఆప్యాయతకు చిరునామాగా నిలుస్తూ వృద్ధుల జీవితాల్లో వెలుగులు నింపుతోంది.

బోర్బండ్ కళాశాలలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఆకస్మిక తనిఖీ

-విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం
-రాష్ట్రంలో 120 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల ఏర్పాటుకు టెండర్లు
-తెలంగాణలోనే పెరుగుతున్న ప్రభుత్వ పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్
-ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా

హైదరాబాద్,నవంబరు14(జూబ్లీహిల్స్,తెలంగాణపత్రిక) :

ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా బోరబండలోని బాలికల రెసిడెన్షియల్ కళాశాలను, దాని ఆనుకుని ఉన్న బాయ్స్ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్శన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు మరింత మెరుగైన వసతులు, బెస్ట్ సర్వీసెస్ ఎలా అందించాలనే దానిపై పరిశీలన చేయడం జరిగిందని ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. గతంలో ఉన్న కొన్ని ఇబ్బందులు ప్రస్తుతం తొలగిపోయాయని, ఇక్కడి విద్యార్థులు



సంతోషంగా ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

2027 నాటికి తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు..

రాష్ట్రంలోని ప్రతి రూరల్ నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రీ-ప్రైమరీ నుంచి హైస్కూల్ (11, 12వ తరగతి) వరకు దాదాపు 120 తెలంగాణ పబ్లిక్ స్కూళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే టెండర్లు పిలవడం జరిగిందని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం, అనగా జూన్ 2027 నాటికి ఈ నూతన పాఠశాలల్లో ప్రవేశాలు కూడా ప్రారంభమవుతాయిని స్పష్టం చేశారు.

ప్రభుత్వ విద్యపై పెరుగుతున్న నమ్మకం..

మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో 4,000 ప్రీ-ప్రైమరీ పాఠశాలలను ఏర్పాటు చేయగా, 2026-27 విద్యా సంవత్సరంలో వాటిలో 45,000 మంది పిల్లలు చేరినట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ తెలిపారు. దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతున్నప్పటికీ, కేవలం తెలంగాణ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే ఎన్‌రోల్‌మెంట్ పెరిగినట్లు కేంద్ర ప్రభుత్వం నుండి లెక్కలు వచ్చాయని చెప్పారు. సమాజంలో, తల్లిదండ్రులలో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరగడమే దీనికి నిదర్శనమని అన్నారు. పాఠశాలల్లో క్రీడా సౌకర్యాలు , లైబ్రరీ, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు వంటి నూతన మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా స్పష్టం చేశారు.

రైతులు కష్టపడి పండించిన పంటకు న్యాయమైన రేటును ఇవ్వాలి

-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడప్రతినిధి//నవంబర్ 14:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ లో రైతులు ఆరుకాలలు కష్టపడి పండించిన పంటను తీరా మిల్లుల దగ్గరికి పోగానే గుమస్తాలు ధాన్యాన్ని సికు ద్వారా బయటికి తీసి ట్రేలు పోసి ధాన్యం ఖరీదు చేసే గుమస్తా లు రైతులని అగౌరపరిచే విధంగా మాట్లాడుతారు జెఎస్ఆర్ సన్న రకంలో 10రకాల ధాన్యం ఉన్నది అదే ధాన్యం మిట్ట ప్రాంతాలలో సన్నగా ఒంపులు కొద్దిగా దొడ్డుగా ఉంటది ఒకే ధాన్యాన్ని గుమస్తాలు రెండు రకాలుగా విభజించి దొడ్డు రకం సన్న రకం అని చెప్పి మా దగ్గర ఈ ఖరీదు లేదని వాళ్ళ ఇష్టం వచ్చినట్టుగా తిప్పుతు ఉన్నారు. మిల్లర్లు యాజమాన్యం3500 కంటే తక్కువ కొనమని చెప్పేసి ఇవ్వాలా 3100, 3000, 3150 ధరకి ఖరీదు చేస్తునారు. నెంబర్ వన్ రకం తీసుకురా నీకు మంచి రేట్లు వేస్తామని చెప్పినారు. అయినా రైతులు ఆ బాధలు పడలేక అమ్మేందుకు సిద్ధమైన దాంట్లో తాలున్నదని నీళ్లు సరిగా పారలేదు గింజ గట్టిగా లేదు రకరకాల కొర్రీలు పెట్టి రైతులని ఇబ్బంది పెడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తెలుసుకొని రైతుల దగ్గరికి పోయినారు ఇవాళ



మిల్లర్లు ఒక టన్ను పొట్టు 10300 రూపాయలకు కొనుగోలు చేస్తున్నామని చెప్పి రైతుల దగ్గర నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు అనేక కొర్రీలు పెడుతున్నారని వారన్నారు. ఒక రైతు రెండు ట్రాక్టర్ల ధాన్యాన్ని వేరువేరు మిల్లులకు తోలితే ఆ ధాన్యాన్ని ఒక మిల్లులో జెఎస్ఆర్ కింద కొనుగోలు చేసి ఇంకొక మిల్లులో ఖరీదు చేసే గుమస్తా శివ ఆధాన్యాన్ని మహేంద్ర చింట్ల లెక్క పెట్టి నారు ఖరీదు గుమస్తా శివ అతను ఆ ధాన్యాన్ని మేం కొనుగోలు చేయమని చెప్పినారు మహేంద్ర సింట్లు100 రోజుల పంట జెఎస్ఆర్ సన్న రకానికి సంబంధించినటువంటి ఏ పంటైనా కూడా 135 రోజుల పంట ఆమాత్రం గుమస్తాలకు తెలవకుండా అతను నోటికి ఏది వస్తే అది మాట్లాడి రైతులని పూచక పుల్ల లెక్క చూస్తున్నారని వారన్నారు. కొన్ని మిల్లులలో గుమస్తాలు చెప్పిందే వేదం అన్నట్టుగా వారు మాటలే శాసనం అన్నట్టుగా కొంతమంది గుమస్తాలు రైతులను ఆ విధంగా ఇబ్బంది పెడుతున్నారు. గుమస్తాలు ఒకసారి మీరు ఆలోచన చేసి రైతుల్ని అగౌర పరచకుండా మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం వైపు నుండి వారికి తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతమల్ల రాములు, వినయ్, రఘు, స్వామి, నరేంద్ర స్వామి, పుల్లయ్య రమేష్ ఇదయ్య, రామకృష్ణ, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

అనాథ ఆశ్రమంలో పండ్లు మరియు అన్నదాన వితరణ ::: లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లెజెండ్స్

కరీంనగర్ జిల్లా నవంబర్ 14 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కరీంనగర్ పట్టణంలోని అనాధాశ్రమంలో పండ్లు మరియు అన్నదానం పంపిణీ చేయడం నిన్న శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లెజెండ్స్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మా క్లబ్లోని రాగల్ల లక్ష్మి రాజేశం గార్ల పెళ్లిరోజు సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదాన వితరణ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ సిల్వేరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇట్లాంటి కార్యక్రమాలు ప్రతి నెలలో కనీసం రెండు మూడు ప్రోగ్రాంలు చేయటానికి నిర్ణయించుకోవడం జరిగింది ప్రోగ్రాంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లెజెండ్స్ సభ్యులు ప్రధాన కార్యదర్శి తిరుపతి, ట్రెజరర్ అంజన్ కుమార్, అనిల్, ప్రదీప్, కుమార్, శ్రీనివాస్, రాజు,మల్లయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

(తెలంగాణ పత్రిక)14/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ చౌరస్తాలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అలంపూర్ ఎమ్మెల్యే శ్రీ విజయుడు గారి చేతుల మీదుగా అయిజ మండలం, ఉండవెల్లి మండలం, రాజోలి మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొత్తం 228 మంది లబ్ధిదారులకు 2,28,26,448/- (రూ. 2 కోట్ల 28 లక్షల 26వేల 448 రూపాయలు) విలువైన చెక్కులను అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడపిల్లల వివాహాలకు అండగా నిలిచే ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.





ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఉచిత మధుమేహ పరీక్షలు

-ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవ సందర్భంగా ఉచిత మధుమేహ పరీక్షలు.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం నవంబర్ 14.

ఉదయం ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్ లో గల పి జె ఆర్ స్టేడియంనందు ఉదయము గం. 6.15 ని. నుండి గం. 9.45 ని. వరకు ఉచిత మధుమేహ, రక్తపోటు మరియు పల్స్ పరీక్షలు ఓమెగా/ పి ఆర్ కె హాస్పిటళ్ళ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ " ఈరోజు 160 దేశాలలో మధుమేహ వ్యాధి వలన కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమాలు మరియు పరీక్షలను నిర్వహించడం జరుగుతుంది. ఈ వ్యాధి సుమారు 100 కోట్ల ప్రజలు ఉన్న జనాభాలో ప్రపంచ వ్యాప్తంగా సుమారు 58.9 కోట్ల మంది పెద్దలు మధుమేహంతో జీవిస్తున్నారు. మధుమేహం మనం తీసుకునే ఆహారం నుండి ఉత్పత్తి అయ్యే గ్లూకోజ్ ను ప్రాసెస్ చేయడంలో మరియు వినియోగించుకోవడంలో శరీరము విఫలమయ్యే రుగ్మతే డయాబెటిక్ వ్యాధి" అని అన్నారు. మారుతున్న జీవనశైలి మరియు పర్యావరణంలో వస్తున్న పెను మార్పుల కారణంగా దాదాపుగా ప్రతి కుటుంబములో ఒక డయాబెటిక్ పేషెంట్ ఉన్నారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ ఉంది. యిది ఒక సైలెంట్ కిల్లర్. శరీరంలోని అన్ని అవయవాలపై ప్రభావం చూపిస్తూ మనిషి ఆయుష్షును తగ్గిస్తూ ఉంది, యిది దీర్ఘ కాలిక వ్యాధి, ఈ వ్యాధి వలన ఆర్థిక, ఆరోగ్య మరియు ప్రాణవష్టం జరుగుతూ ఉంది. నష్ట నివారణకైన ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మరియు ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ సంయుక్తంగా వ్యాధిని అదుపులో ఉంచేందుకు అవసరమైన అవగాహన కార్యక్రమాలు



చేపట్టడానికి ప్రపంచ వ్యాప్తంగా నవంబరు14వ తారీఖున ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరపు నినాదం ' మధుమేహంపై ముందస్తు చర్య' ఈ కార్యక్రమం ఈరోజునే నిర్వహించడానికి ప్రధాన కారణం ఇన్సులిన్ మందును కనిపెట్టిన సర్ ఫ్రెడరిక్ బాంటింగ్ పుట్టిన రోజు కావడమే" అని అన్నారు.

ఈ వ్యాధి మూడు రకాలు.

1. టైప్ 1: ఎక్కువగా పిల్లలకు వస్తూ ఉంటుంది.
2. టైప్ 2: పెద్ద వయసు వారు ఎక్కువగా ఈ వ్యాధి బారిని పడుతున్నారు. జస్టీషనల్ డయాబెటిస్ ఇది ఎక్కువగా మహిళలకు గర్భము దాల్చిన సమయంలో వస్తూ ఉంటుంది. ఈ వ్యాధి వలన గుండె జబ్బులు, నరాలు దెబ్బతినడం, మూత్రపిండాలు దెబ్బతినడం, కంటి చూపు తగ్గిపోవడం, అరికాళ్ళు స్పర్శ కోల్పోవడం, చర్మ వ్యాధులకు గురికావడం, పురుషులకు అంగ స్తంభన జరగకపోవడం, నిరాశకు గురికావడం, రక్తపోటు మరియు దంత సమస్యలు రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు తెలుపుతున్నారు అని అన్నారు.

వ్యాధి లక్షణాలు:

తరచు మూత్ర విసర్జనకు వెళ్ళవలసి రావడం, కంటి చూపు మందగించడం, ఆకస్మికంగా బరువు తగ్గడం లేదా పెరగడం, విపరీతమైన దాహం వేయడం, నీరసంగా ఉండటం, ఎక్కువ ఆకలి వేయడం, నోరు, గొంతు ఎండి పోయినట్టు అనిపించడం, చేతులు మరియు కాళ్ళకు స్పర్శ తెలియక పోవడం, చర్మంపై ఫంగల్ ఇన్ఫెక్షన్ వంటివి కనిపించడం, చర్మం పొడిబారడం, దురదలు రావడం, వినికిడి లోపం ఏర్పడటం, మానసిక అశాంతి, శరీరంలోని కొన్ని ప్రదేశాలలో చర్మం రంగుమారి దళసరి కావడం మొదలగునవి వ్యాధి నివారణకు వైద్యుల సలహాల మేరకు సమతుల్యమైన జీవనశైలిని పాటించాలి. పోషకాహారం తీసుకోవాలి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. వైద్యుల సలహా మేరకు ప్రతిరోజూ క్రమం తప్పకుండ మందులు వాడాలి. అధిక పైబర్ ఉన్న ఆహారాలను తీసుకోవాలి, గ్రీన్ ప్రొటీన్లు, ఆరోగ్య కరమైన క్రొవ్వులు ఉన్న ఆహారంపై దృష్టి పెట్టడం ముఖ్యం. యోగా, ధ్యానం, ఏరోబిక్ వ్యాయామం చేయాలి. ఆహారంలో ఉప్పు తక్కువగా వాడాలి. భోజన విషయంలో సమయపాలన పాటించాలి. వ్యాధిగ్రస్తులు తీసుకునే ఆహారం ఒక్కసారే కాకుండా కొద్దికొద్దిగా ఎక్కువ సార్లు తీసుకుంటూ ఉండాలి. ఆహారంలో తృణ ధాన్యాలను ఎక్కువగా ఉపయోగించాలి. సాధారణ టీ, కాఫీలను తగ్గించి లెమన్ టీ లేదా అల్లం త్రాగవచ్చు. అత్యధిక మధుమేహ వ్యాధి గ్రస్తులున్న దేశాలలో మనదేశం రెండవ స్థానంలో ఉంది. ఆరోగ్యమే మహా భాగ్యము కావున కొన్ని చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు శరీరంలో గ్లూకోజ్ స్థాయి పెరగకుండా చూసుకోవడమే ఉత్తమ మార్గం" అని తెలిపారు. "సాధారణ షుగర్ లెవల్స్ తినక ముందు 70 నుండి 100. అలాగే తిన్న 2 గంటల తరువాత మందులు వాడకుండా 70 నుండి 120 ఉంటే వారికి డయాబెటిక్ లేనట్టు. అలాగే మందులు వాడకుండా HbA1c (మూడు నెలల సరాసరి) 5.5 ఉంటే డయాబెటిక్ లేనట్టు. అంతకంటే ఎక్కువ ఉన్నయెడల వ్యాధి ఉన్నట్టే అని వైద్య నివేదికలు తెలుపుతున్నాయి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సభ్యులు, జనార్ధన్, ఎం . ఎన్. నారాయణ, పాలం శ్రీను, నారాయణరెడ్డి, కౌండిన్యశ్రీ నండూరి వెంకటేశ్వరరాజు,బాల్రాజ్ మరియు హాస్పటల్ ప్రతినిధులు జాకీర్ హుస్సేన్ మరియు సందీప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.

సోదా ఓబీ కంపెనీలో కార్మికులపై కక్ష సాధింపు తగదు

-కనీస వేతనాలు, బోనస్ అడిగితే బెదిరింపులా? -
అఖిలపక్ష సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ ఆగ్రహం

కొత్తగూడెం, నవంబర్ 14 తెలంగాణ పత్రిక:

పీకేకేసీఎం ఓబీ కంపెనీ పైన పనిచేస్తున్న సోదా కంపెనీ కార్మికులకు కనీస వేతనాలు, సెలవులు, బోనస్, రక్షణ వంటి చట్టబద్ధమైన హక్కులను కల్పించాలని కోరుతూ ఆందోళన చేస్తుంటే, చర్చల ద్వారా పరిష్కరించకుండా యాజమాన్యం కక్ష సాధింపు చర్యలకు పూనుకోవడం కార్మిక వ్యతిరేకమని, చట్ట వ్యతిరేకమని అఖిలపక్ష సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు విమర్శించారు. గత ఐదు రోజులుగా తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్న సోదా ఓబీ కంపెనీ కార్మికులకు సంఘీభావంగా, శుక్రవారం స్థానిక శేషగిరి భవన్ లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల అఖిలపక్ష సమావేశం జరిగింది. జేఏసీ కన్వీనర్ మార్షల్ శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్మిక నాయకులు సోదా యాజమాన్య వైఖరిపై తీవ్రంగా మండిపడ్డారు. కాంట్రాక్టు కార్మికులు లేవనెత్తిన డిమాండ్లు న్యాయబద్ధమైనవని, వాటిని వెంటనే అమలు చేయాలని నాయకులు



డిమాండ్ చేశారు. కార్మికులను రెచ్చగొట్టే చర్యలు, బెదిరింపు చర్యలు, కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని, వైఖరి మార్చుకుని కార్మికులతో సత్సంబంధాలు నెలకొల్పుకోవాలని సోదా యాజమాన్యాన్ని వారు హితవు పలికారు.

జేఏసీ నాయకుల డిమాండ్లు :

- కార్మికులకు చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి
- సెలవులు, బోనస్, రక్షణ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలి
- కక్ష సాధింపు చర్యలు, బెదిరింపులు వెంటనే ఆపాలి
- సింగరేణి యాజమాన్యం, కేంద్ర కార్మిక శాఖ యంత్రాంగం వెంటనే జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలి

కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే, సింగరేణిలోని వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా సోదా ఓబీ కంపెనీ కార్మికుల ఆందోళనకు మద్దతుగా ప్రత్యక్ష ఉద్యమానికి దిగుతామని నాయకులు స్పష్టం చేశారు.

ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు :

ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, వీరస్వామి, మార్షల్ శ్రీను, ఐఎన్టీయూసీ కాంట్రాక్ట్ విభాగం రీజియన్ కార్యదర్శి ఆల్బర్ట్, ఓబీ అధ్యక్షులు జెట్టి మోహన్, బీఎంఎస్ నాయకులు ప్రవీణ్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి, కట్ట నాగయ్య, హెచ్ఎంఎస్ కాంట్రాక్ట్ విభాగం రాష్ట్ర ఇన్‌చార్జ్ గడిపెల్లి కృష్ణ ప్రసాద్, ఐఎఫ్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే. సీతారామయ్య, కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి ఎన్. సంజీవ్, టీటీఎన్టీయూసీ నాయకులు రావి రాంబాబు, రవి గౌడ్, టీయూసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్కే యాకూబ్, షావలి, డీడబ్ల్యూయూఎస్ బాచి రెడ్డి, సీకేహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు రవి తదితరులు ప్రసంగించారు. మోహన్, హైమద్, జలీల్, వాడవల్లి రమేష్, ప్రమోద్, రఘు, కే. కోటేష్, తోకల రామచంద్రన్, పాషా, బాచి మల్లికార్జున్, రాంబాబు, జి. వెంకటేశ్వరరావు, ఎస్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీలపై దాడులను అరికట్టాలి -- వారికి ప్రభుత్వం భద్రత కల్పించాలి!

-ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ జనతా పార్టీ రాజీలేని పోరాటం చేస్తుంది.

-తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్

కరీంనగర్ జిల్లా నవంబర్ 14 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు, కులవివక్ష ఘటనలు పెరుగుతున్నా యని రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం నెలకొనాల్సిన సమయంలో అణగారిన వర్గాల ప్రజలు అభద్రతకు గురికావడం బాధాకరమని తెలంగాణ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ప్రజలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి. బాధితులకు తక్షణ న్యాయం అంది ంచడంతో పాటు, దాడులకు పాల్పడుతున్న వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసు కోవాలి. బాధిత కుటుంబాలకు తగిన రక్షణ కల్పించి, వారికి న్యాయపరమైన సహాయం అందించాలి. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కేవలం ప్రభుత్వ ప్రకటనలకే పరిమితం కాకూడదు. వారి ప్రాణాలకు, ఆత్మగౌరవానికి, హక్కులకు భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత. కులవివక్ష, అంటరానితనం, సామాజిక వివక్షకు సమాజంలో ఎలాంటి స్థానం ఉండ కూడదు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఎస్సీ, ఎస్టీ ప్రజల పై జరిగే దాడులను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ప్రతి జిల్లాలో బాధితులకు సత్వర న్యా యం జరిగేలా పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, సమానత్వం కోసం తెలంగాణ జనతా పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడుతుందని, అవసర మైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు, ఆందోళనలు చేపడుతుందని కుతాడి శివరాజ్ స్పష్టం చేశారు. అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాన్ని తెలంగాణ జనతా పార్టీ (జెపి) సహించదు. బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రజల పక్షాన పోరాటం కొనసాగిస్తాం.

గద్వాలలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభం

-పుస్తక పఠనంతో విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం



(తెలంగాణ పత్రిక)14/11/26జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు శనివారం గద్వాల జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. రిటైర్డ్ ఎం.ఈ.ఓ. బస్వరాజుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వారోత్సవాలకు శ్రీకారం చుట్టారు. అనంతరం సరస్వతీ దేవి,భారత తొలి ప్రధానమంత్రి చాచా నెహ్రూ, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ నీలి శ్రీనివాసులు మాట్లాడుతూ,పుస్తక పఠనం మనిషికి విజ్ఞానాన్ని అందించడమే కాకుండా ఆలోచనా శక్తిని,వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా వివిధ విజ్ఞాన, సాహిత్య పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు.సమాజంలో పఠన సంస్కృతిని పెంపొందించడంలో గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

న్యూ జనరేషన్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

-విద్యార్థుల సంప్రదాయ వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణ



మిర్యాలగూడ ప్రతినిధి//నవంబర్ 14:(తెలంగాణ పత్రిక):-

న్యూ జనరేషన్ హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఉత్సాహ భరిత వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అనంతుల సోమయ్య, డైరెక్టర్ పెద్దింటి నాగయ్యలు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, విద్యార్థుల జీవితంలో విద్య, క్రమశిక్షణ, సృజనాత్మకత యొక్క ప్రాధాన్యతను వివరించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా సంప్రదాయ వస్త్రధారణలో అలరించారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారతీయ సంస్కృతిని తమ వేషధారణల ద్వారా చాటిచెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

జాతీయ బాలల దినోత్సవం - ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా

-ఉచిత మధుమేహ పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమం

కరీంనగర్ జిల్లా నవంబర్ 14 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)





జాతీయ బాలల దినోత్సవం మరియు ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం, తేదీ 14-11-2026 నాడు కరీంనగర్‌లోని వావిలాలపల్లి, రామాలయం దేవాలయం పక్కన ఉన్న మున్సిపల్ పార్కులో మధుమేహ పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం డాక్టర్ ఆర్. వెంకటేశ్వర్లు గారు, వీణ (Gen Med), దీపిక హాస్పిటల్ వారి పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొత్తం 85 మందికి మధుమేహ పరీక్షలు నిర్వహించడంతో పాటు, మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని తమ విలువైన సేవలను అందించి, కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన డాక్టర్ వెంకటేశ్వర్లు గారికి మరియు వారి వైద్య బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు. అలాగే మా కరీంనగర్ లెజెండ్స్ అధ్యక్షులు లయన్ సిలివేరి శ్రీనివాస్ గారికి మరియు కార్యక్రమ విజయానికి సహకరించిన లెజెండ్స్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు.

కాల్వ సర్పంచ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం



నిర్మల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో కాల్వ గ్రామంలో గ్రామ సర్పంచ్ బ్యాగరి రోజా బాలల సమస్యలను అడిగి తెలుసుకున్నారు మీకు ఏమైనా సమస్యలు బాలలకు ఎవరైనా ఇబ్బంది పెడితే గ్రామ సర్పంచ్ గారికి తెలియజేయాలని చెప్పారు మీ యొక్క సమస్యలు ఏమైనా ఉంటే మాతో చెప్పండి అని బాలలను అడిగి సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ హరికృష్ణ పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్ బి సుధాకర్ సాయి ప్రసాద్ శ్రీనివాస్ రెడ్డి కారోబారి స్కూల్ హెచ్ఎం జాదవ్ సాయికిరణ్ అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ ఐకెపి వివోలు పిల్లలందరూ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

జీలకుంట గ్రామపంచాయతీలో బాలల ఘనంగా దినోత్సవం



ఓదెల/నవంబర్ 14 (తెలంగాణ పత్రిక)

ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో సర్పంచ్ రాగిడి మంగ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతతో బాలల గ్రామసభ ఘనంగా నిర్వహించారు. . ఈ సందర్భంగా సర్పంచ్ రాగిడి మంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన ఆరోగ్యం, పౌష్టికాహారం అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని సూచించారు. బాలలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి గ్రామసభలు కీలక వేదికగా నిలవాలని పేర్కొన్నారు. ప్రతి చిన్నారికి సమాన అవకాశాలు కల్పిస్తూ వారి ప్రతిభను వెలికితీసేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. బాలల సంక్షేమం, అభివృద్ధికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు తగినట్లు ఓవర్ బర్డెన్ ను తొలగించాలి

-కొత్తగూడెం రీజియన్ లోని నాలుగు ఏరియాల

-ఓవర్ బర్డెన్ ఏజెన్సీలకు సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక నవంబర్ 14





సింగరేణి మొత్తం మీద అత్యధిక బొగ్గును ఉత్పత్తి చేస్తున్న కొత్తగూడెం రీజియన్ (కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియా, ఇల్లందు ఏరియా, మణుగూరు ఏరియా) లో లక్ష్యాలకు తగిన విధంగా ఓవర్ బర్డెన్ తొలగించాలని, దీనికి అనుగుణంగా ఏజెన్సీలవారు తగిన సంఖ్యలో యంత్రాలను, మానవ వనరులను సమకూర్చుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశించారు. శనివారం ఉదయం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఆయన కొత్తగూడెం రీజియన్ లోని పలు ఓపెన్ కాస్ట్ గనుల బొగ్గు ఉత్పత్తి, అందుకు అనుగుణంగా సాగుతున్న ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా, తదితర అంశాలపై ఆయా ఏరియాల జీఎంలు, ఓబీ తొలగింపు ఏజెన్సీల ప్రతినిధులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఎల్ నినో పరిస్థితుల నేపథ్యంలో సింగరేణి సంస్థ ప్రతీ రోజు తెలంగాణ జెన్ కో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు 75 వేల టన్నుల బొగ్గును సరఫరా చేయాల్సి ఉంటుందని, అదే సమయంలో సింగరేణితో ఇంధన సరఫరా ఒప్పందం ఉన్న విద్యుత్ కేంద్రాల అవసరాలకు బొగ్గును రవాణా చేయాల్సి ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి సాధించాలంటే ఓవర్ బర్డెన్ తొలగింపు నిర్దేశిత లక్ష్యాల మేర జరగాలని స్పష్టం చేశారు. ప్రతీ రోజు నిర్దేశించిన లక్ష్యం మేరకు ఓవర్ బర్డెన్ తొలగిస్తేనే దాని కింద ఉన్న బొగ్గును ఉత్పత్తి చేసే అవకాశం ఉందని తెలిపారు. బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధన కోసం అన్ని ఏరియాలు కలిపి రోజుకు 14.15 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ లక్ష్యాలను సాధించాలని, వీటిలో కొత్తగూడెం రీజియన్ కు సంబంధించిన నాలుగు ఏరియాలు రోజుకు 5.5 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను ప్రతీ రోజు తొలగించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఓబీ లక్ష్యాల సాధనకు గల ఇబ్బందులు ఏమన్నా ఉంటే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఓవర్ బర్డెన్ తొలగింపులలో అలసత్వం చూపే ఏజెన్సీల పట్ల యాజమాన్యం ఉదాసీనంగా ఉండబోదని స్పష్టం చేశారు. కొత్తగూడెం రీజియన్ లోని నాలుగు ఏరియాల గనులలో సాగుతున్న బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపు, బొగ్గు రవాణా, తదితర అంశాల పైన అధికారులు వివరించగా ప్రతీ అంశాన్ని చైర్మన్ కూలంకషంగా చర్చించి ఆదేశాలు జారీ చేశారు. కొత్తగూడెం ఏరియా నుంచి రోజుకు 8 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 0.55 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగింపు జరగాలని స్పష్టం చేశారు. సత్తుపల్లి ఏరియాలో రోజుకు 50 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, ఇందుకోసం రోజుకు 2.4 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలన్నారు. మణుగూరు ఏరియాలో రోజుకు 40 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి జరగాలని, ఈ లక్ష్యాల సాధన కోసం రోజుకు 2.25 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. ఇల్లందు ఏరియాలో రోజుకు 5 వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని, 10 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని స్పష్టం చేశారు. భద్రతతో కూడిన బొగ్గు ఉత్పత్తి, నాణ్యతతో కూడిన బొగ్గు రవాణాకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. వచ్చే కొద్ది నెలల్లో కాంట్రాక్టు కాలపరిమితి ముగియనున్న గనులకు సంబంధించిన అంశాలపై కూలంకషంగా చర్చించారు. ఆయా గనుల కోసం కొత్త కాంట్రాక్టు ప్రతిపాదనలను త్వరితగతిన రూపొందించి, అవసరమైన అనుమతులు పొందాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో చైర్మన్ తో పాటు సంస్థ డైరెక్టర్లు ఎల్.వి సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్ పోట్రు, తిరుమల రావు, ఈడీ (కోల్ మూవ్ మెంట్) బి. వెంకన్న, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ మార్కెటింగ్) టి. శ్రీనివాస్, జీఎం (సీపీపీ) దేవేందర్, కొత్తగూడెం ఏరియా జీఎం వెంకట రమణ, మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్, సత్తుపల్లి ఏరియా జీఎం వెంకటాచారి, ఇల్లందు ఏరియా జీఎం వీసం కృష్ణయ్య, కార్పొరేట్ జనరల్ మేనేజర్ సంబంధిత గనుల అధికారులు, ఓవర్ బర్డెన్ కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

నేడే జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటన

-దుమ్ముగూడెం ఆనకట్ట సందర్శన - నాలుగు మండలాల్లో కార్యక్రమాలు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 14 :తెలంగాణ పత్రిక



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార మరియు చేనేత ఉ జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు రేపు ఆదివారం (15.11.2026) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి గారి పర్సనల్ అసిస్టెంట్ బి. రంజిత్ కుమార్ గారు టూర్ ప్రోగ్రాం నెం. 91/వీ విడుదల చేశారు. జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఎస్పీలకు వైర్ లెస్ మెసేజ్ ద్వారా సమాచారం అందించారు.

మంత్రి గారి పర్యటన వివరాలు :

ఉదయం 09.00 గంటలకు - పూసుకుంట, దమ్మపేట మండలం
- అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు

ఉదయం 11.30 గంటలకు - అమ్మగారిపల్లి, అశ్వాపురం మండలం
- దుమ్ముగూడెం ఆనకట్ట (ూఅఅఽట్ ఱుఎ) ను సందర్శిస్తారు
- ఆనకట్ట పనులు, సాగునీటి పరిస్థితిని పరిశీలిస్తారు

లిమధ్యాహ్నం 12.00 గంటలకు - మణుగూరు
- ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు

మధ్యాహ్నం 02.30 గంటలకు - మద్దుకూరు, చంద్రుగొండ మండలం
- ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొంటారు

మంత్రి గారి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఎస్కార్ట్, భద్రత, ప్రోటోకాల్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, ఎస్పీలకు సూచించారు. సీఈవో - జెడ్పీ, డిపిఆర్ఓ, డిఏఓ, డిసిఓ, డిఎంఓ, డిహెచ్ఎస్ఓ తదితర అధికారులు పర్యటనలో పాల్గొననున్నారు. ఈ పర్యటనలో మంత్రి గారు రైతులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలుసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు తెలిపాయి.

బాలికల గురుకుల పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

-డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడప్రతినిధి//నవంబర్ 14:(తెలంగాణ పత్రిక):-





మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్‌లోని మహాత్మా జ్యోతిరావు ఫూలే బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న డిస్ట్రిక్ట్ లెవెల్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్‌లో ఈరోజు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థిను లతో కలిసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు..అనంతరం స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా విద్యార్థినులతో కలిసి వివిధ ఆటల్లో పాల్గొని వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ విద్యార్థినులను అభినందిస్తూ, చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం జట్టుగా పనిచేసే స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థినులు తమలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్‌లో మైనార్టీ బాలికల పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

-వివిధ హోదాల్లో బాధ్యతలు చేపట్టి ప్రతిభ చాటిన విద్యార్థినులు

నకిరేకల్ ప్రతినిధి//నవంబర్ 14:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారుల హోదాల్లో బాధ్యత లు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు..ఈ కార్యక్రమంలో లిఖిత కలెక్టర్‌గా, ఉమయ్య సెక్రెటరీ గా, నిమ్రా బేగం ప్రిన్సిపాల్‌గా, మనోజ్ఞ జిల్లా విద్యాధి కారిగా, హారిక మండల విద్యాధికారిగా, పల్లవి డీఐఓగా, అఖిల ఫుడ్ సెక్రెటరీగా, కృత్తిక స్పోర్ట్స్ సెక్రెటరీగా, రుబీనా డేటా ఎంట్రీ ఆఫీసర్‌గా, ఆశ విజిలెన్స్ అధికారిగా వ్యవహరించారు. విద్యార్థినులు ఆయా హోదాల్లో తమ బాధ్యతలను నిర్వహిస్తూ పాల నా విధానాలు, అధికారుల విధులు, నాయకత్వ లక్షణాలపై అవగాహన పెంపొందించు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు స్రవంతి, కోఆర్డినేటర్ సిరిన్, ఉపాధ్యాయు లు, సిబ్బంది విద్యార్థినులను అభినందించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు సామాజిక బాధ్యతతో పాటు పాలనా వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ప్రధానోపాధ్యాయురాలు స్రవంతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
ఆదివారం
నవంబర్ 15 2026
కరీంనగర్

బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

– బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం

– సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి.లక్ష్మణాచారి

రాజన్న సిరిసిల్ల, ప్రతినిధి తెలంగాణ పత్రిక నవంబర్ 14:





బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం, భద్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి .పి.లక్ష్మణాచారి అన్నారు. జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల, సిరిసిల్లలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు.పి.నీరజ సూచనలతో నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా, జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించిన 2024 ప్రకారం విద్యార్థులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రటరీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలలందరికీ విద్య, ఆరోగ్యం, రక్షణ, గౌరవప్రదమైన జీవనం పొందే హక్కులు ఉన్నాయని తెలిపారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, బాల కార్మికత్వం, బాల్యవివాహాలు వంటి సమస్యల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బాలల హక్కులకు భంగం కలిగినప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను, న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని విద్యార్థులకు వివరించారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు న్యాయ సేవాధికార సంస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి విద్యార్థి తన హక్కులతో పాటు ఇతరుల హక్కులను కూడా గౌరవించాలని, క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. బాలల భద్రత, హక్కుల పరిరక్షణ అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రిన్సిపల్ యాస్మిన్, సిరిసిల్ల SI అనిల్ కుమార్, లోక్ అదాలత్ సభ్యులు, న్యాయవాదులు ఆడెపు వేణు, గుర్రం ఆంజనేయులు, అనూష, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి చేయాలి

–కుటుంబంలో సంపాదించే వ్యక్తి మరణిస్తే రూ.5 లక్షల బీమా సాయం

–నవంబర్ 19 నుంచి గ్రామ పంచాయతీలు, పట్టణ వార్డుల్లో ప్రత్యేక శిబిరాలు

కొత్తగూడెం, నవంబర్ 13 తెలంగాణ పత్రిక:



కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకం ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లాలో కూడా ప్రారంభోత్సవ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ పథకం ద్వారా కుటుంబంలో సంపాదించే వ్యక్తి లేదా కుటుంబ పెద్ద మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా ఆర్థిక సాయం అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కుటుంబ పెద్దను కోల్పోయిన నిరుపేద, అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి వారి జీవన భద్రతకు అండగా నిలవడమే పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ పథకానికి సంబంధించి నవంబర్ 19 నుంచి ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి గ్రామ పంచాయతీకి ఒక శిబిర కేంద్రం, పట్టణ ప్రాంతాల్లో ప్రతి వార్డుకు ఒక శిబిర కేంద్రాన్ని గుర్తించాలని ఆదేశించారు. శిబిరాల నిర్వహణకు ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ భవనాలు, సంస్థలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీడీఓలు, పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలో అనువైన శిబిర కేంద్రాలను గుర్తించి, వాటి వివరాలను నవంబర్ 14వ తేదీ ఉదయం లోగా సీపీఓ కార్యాలయానికి సమర్పించా లని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల వివరాలన

గోల్డెన్ అవర్‌లో సత్వర వైద్యం.. యువతి ప్రాణాలు కాపాడిన ప్రభుత్వ వైద్యులు

–రూ.45 వేల విలువైన పక్షవాత నివారణ ఇంజెక్షన్ ఉచితంగా అందజేత.

–మణుగూరు, భద్రాచలం ఆసుపత్రుల సమన్వయంతో మెరుగైన ఫలితం

భద్రాద్రికొత్తగూడెం, నవంబర్ 14: తెలంగాణ పత్రిక :



అత్యవసర వైద్య సేవల్లో సమయస్ఫూర్తి, వైద్యుల అంకితభావం ఉంటే ప్రాణాపాయ పరిస్థితుల నుంచి రోగులను కాపాడవచ్చని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల వైద్య బృందాలు నిరూఎ ించాయి. అకస్మాత్తుగా పక్షవాతానికి గురైన 29 ఏళ్ల యువతికి గోల్డెన్ అవర్‌లో అత్యాధునిక చికిత్స అందించి, చచ్చుబడిన కుడి చేయి, కాలి కదలికలను గణనీయంగా మెరుగుపరిచారు. సుమారు రూ.45 వేల విలువైన ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించడం విశేషం. మణుగూరుకు చెందిన రాజని (29) అనే యువతికి ఉదయం 10.30 గంటల సమయంలో అకస్మాత్తుగా మాట తడబడటం, కుడి చేయి, కాలు చచ్చుబడిపోవడం వంటి పక్షవాత లక్షణాలు కనిపించాయి. దీంతో కుటుంబ సభ్యులు వెంటనే మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సాయి కుమార్ పరిస్థితిని గురించి, సీటీ స్కాన్, అత్యవసర చికిత్స సదుపాయాలు అందుబాటులో ఉన్న భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వెంటనే తరలించాలని నిర్ణయించారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి వైద్య పర్యవేక్షణాధికారి డాక్టర్ ఎం. రామకృష్ణ ముందుగానే భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ తేజస్వి గద్దెతో మాట్లాడి రోగి పరిస్థితిని వివరించారు. దీంతో భద్రాచలం వైద్య బృందం అప్రమత్తమై అవసరమైన ఏర్పాట్లు చేసింది. ఫలితంగా యువతి ఆసుపత్రికి చేరుకోగానే వైద్యులు చికిత్స ప్రారంభించారు. భద్రాచలం ఆసుపత్రిలో సీటీ స్కాన్ నిర్వహించి మెదడులో రక్తస్రావం లేదని నిర్ధారించారు. పక్షవాత లక్షణాలు ప్రారంభమైన సమయం నుంచి నాలుగున్నర గంటలలోపు ఉండటంతో వైద్య అర్హతలను పరిశీలించి మధ్యాహ్నం 2 గంటలకు రక్తనాళాల్లో ఏర్పడిన గడ్డను కరిగించే అత్యాధునిక 'టెనెక్టెప్లేజ్' ఇంజెక్షన్‌ను అందించారు. చికిత్సకు యువతి శరీరం సానుకూలంగా స్పందించడంతో కుడి చేయి, కాలి కదలికలు గణనీయంగా మెరుగుపడ్డాయి. కండరాల బలం వైద్య అంచనాలో 0/5 స్థాయి నుంచి 4o/5 స్థాయికి చేరింది. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఖరీదైన చికిత్స ఉచితం

బహిరంగ మార్కెట్లో సుమారు రూ.45 వేల విలువ చేసే ఈ ప్రాణరక్షక ఇంజెక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించడం పేదలకు ప్రభుత్వ వైద్య సేవల ద్వారా లభిస్తున్న భరోసాకు నిదర్శనంగా నిలిచింది. ఆర్థిక స్థోమతతో సంబంధం లేకుండా ఆధునిక వైద్య చికిత్సలు అందుబాటులోకి రావడం విశేషం. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవిబాబు మణుగూరు, భద్రాచలం ఏరియా ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ఆసుపత్రుల మధ్య సమన్వయం, వైద్యుల తక్షణ నిర్ణయాలు, సిబ్బంది అంకితభావం వల్లే మెరుగైన ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు. పక్షవాతం లక్షణాలు కనిపించినప్పుడు ఏమాత్రం ఆలస్యం చేయకుండా సమీప ఆసుపత్రికి చేరుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ముఖం ఒకవైపు వాలిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదని, తొలి నాలుగున్నర గంటల్లో అర్హులైన రోగులకు చికిత్స అందించడం ఎంతో కీలకమని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లోనూ ప్రభుత్వ ఆసుపత్రులు అత్యాధునిక వైద్య సేవలు అందించగలవని, సమన్వయంతో పనిచేస్తే ప్రాణాపాయ పరిస్థితుల్లోనూ మెరుగైన ఫలితాలు సాధించవచ్చని ఈ ఘటన మరోసారి చాటిచెప్పింది.

హైదరాబాద్ రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్

ఓదెల/ నవంబర్ 14(తెలంగాణ పత్రిక)

రాహుల్ గాంధీ హైదరాబాదుకు వచ్చే సందర్భంగా నిరసన చెయ్యకుండా ముందస్తుగా బిజెపి నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు ఇది ముమ్మాటికీ ప్రజా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తుంది మండిపడ్డ నాయకులు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ ఇలా అక్రమ అరెస్టులు చేయడం వల్ల ఉద్యమాలు ఆగవని నరేంద్ర మోడీ ని ప్రపంచ దేశ నాయకులు మెచ్చుకుంటే ఈ రాహుల్ గాంధీ మాత్రం మోడీ ని దూషించడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి మరియు రాహుల్ గాంధీ కి చెల్లుతుందని ఇలా మోడీ పై కార్ కూతలకు వస్తే సహించేది లేదని అలాగే రానున్న కాలంలో కాంగ్రెస్ ను గద్దె దింపి బిజెపి అధికారంలోకి రావడం కాయమన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కారెంగుల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి కొలనూర్ , మండల ప్రధాన కార్యదర్శి మెరుపు సారంగం, బీజేవైఎం జిల్లా నాయకులు కొంగరి అనిల్, నాయకులు పాల్గొన్నారు.



సొంత ఖర్చులతో 13 ఏళ్లుగా నిర్వహిస్తున్నాం



అనాథలుగా, ఆదరించేవారు లేక ఇబ్బందులు పడుతున్న వృద్ధులకు అండగా నిలవాలనే ఆలోచనతో అమ్మ అనాథ ఆశ్రమాన్ని ప్రారంభించాం. గత 13 సంవత్సరాలుగా మా సొంత ఖర్చులతో ఆశ్రమాన్ని నిర్వహిస్తూ వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నాం. ఆశ్రమానికి వచ్చే వృద్ధులను మా కుటుంబ సభ్యులుగానే భావిస్తాం.వారికి సమయానికి భోజనం అందించడంతో పాటు అనారోగ్య సమస్యలు ఎదురైతే అవసరమైన మందులు, వైద్య సేవలు అందిస్తున్నాం. వృద్ధాప్యంలో ఉన్నవారికి ఆప్యాయత, ఆదరణ ఎంతో అవసరం.కన్నవారు దూరం పెట్టినప్పటికీ ఆశ్రమానికి వచ్చిన వారిని ఒంటరిగా భావించనివ్వకుండా చూసుకుంటున్నాం. ఆశ్రమంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియ లను కూడా మా కుటుంబ బాధ్యతగా నిర్వహిస్తున్నాం.వృద్ధులకు సేవ చేయడంలోనే మాకు ఆత్మసంతృప్తి ఉంది. చివరి శ్వాస వరకు వీలైనంత మందికి ఆశ్రయం కల్పిస్తూ సేవ చేయాలన్నదే మా లక్ష్యం" అని ఆశ్రమ నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ తెలిపారు. అమ్మ అనాథ ఆశ్రమం నిర్వాహకులు గడ్డం తిరుమల శ్రీనివాస్ దంపతులు.

సీనియర్ బీజేపీ నాయకుడి మనవరాలి కర్ణవేదన కార్యక్రమానికి హాజరైన బీజేపీ నాయకులు



ఓదెల/నవంబర్ 14(తెలంగాణ పత్రిక)

ఓదెల: మండలంలోని భీమరపల్లి గ్రామపంచాయతీలో ఉన్న చిన్న కొమరె గ్రామానికి చెందిన చెందిన సీనియర్ బీజేపీ తొట్ల సతీష్ యాదవ్ మనవరాలి కర్ణవేదన కార్యక్రమం కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పలువురు బీజేపీ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కలిసి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు చిన్నారికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా మాజీ కార్యదర్శి పుల్లూరు పృథ్వీరాజ్ బిజెపి సీనియర్ నాయకులు పులి కొమురయ్య చర్లపల్లి రాజు గౌడ్ పెద్ద కొమిర ఉప సర్పంచ్ మూల సంపత్ రెడ్డి తొట్ల రాకేష్ తోపాటు. పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ముమ్మరంగా వాహనాల తనిఖీలు



ముధోల్: 14నవంబర్(తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో ఎస్సై బిట్ల పెర్సిస్ ఆధ్వర్యంలో నయా బాది చౌక్ వద్ద పోలీసులచే నాకాబంది కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలు లేని వాహనాలను పట్టుకొని క్షుణంగా పరిశీలించి జరిమానాలు విధించామన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనాలకు కచ్చితంగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన పత్రాలను వెంబడ ఉంచుకోవాలని పేర్కొన్నారు. మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని వాటి వల్ల జరిగే అనార్థాలపై వివరించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనాలను పాటించి పోలీసులకు సహకరించాలని ఎస్సై కోరారు.